# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 28-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 33 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### మాకు దిష్టి తగిలింది అధ్యక్షా

తన పంచ్ డైలాగులు, వ్యవహారశైలితో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎప్పుడూ ట్రెండింగ్ లో ఉంటారు. తాజాగా ఈరోజు శాసనసభలో ఆయన నవ్వులు పూయించారు. సభలో ఆయన మాట్లాడుతూ... "అధ్యక్షా, ప్రభుత్వానికి నేను రెండు విషయాలను చెప్పాలనుకుంటున్నా. ఒకటి ప్రభుత్వానికి రూ. 11 వందల కోట్లు వచ్చే విషయం.



## సన్ రైజర్స్ పై లక్నో ఘన విజయం

- ఐపీఎల్ లో సన్ రైజర్స్-లక్నో సూపర్ జెయింట్స్
- 5 వికెట్ల తేడాతో గెలిచి లక్నో జట్టు
- 192 పరుగుల లక్ష్యాన్ని 16.1 ఓవర్లలోనే ఛేదించిన వైనం
- రెండో వికెట్ కు 116 పరుగులు జోడించిన పూరన్-మార్ష్

2



## కుటుంబ వ్యవస్థ క్షీణతపై సుప్రీంకోర్టు ఆందోళన

- వసుధైక కుటుంబం భావనను విస్మరిస్తున్నామని వ్యాఖ్య
- కుటుంబ కలహాలపై విచారణ సందర్భంగా వ్యాఖ్యలు
- ఒంటరి కుటుంబాల సంఖ్య పెరుగుతోందని ఆవేదన

2



## భారీ నష్టాల నుంచి కోలుకున్న స్టాక్ మార్కెట్లు

- 317 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 105 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 5.56 శాతం పతనమైన టాటా మోటార్స్ షేర్లు

# కక్షపూరిత రాజకీయాలకు మేము దూరం

### మేం కక్షపూరిత రాజకీయాలు చేయాలనుకుంటే కేటీఆర్ జైలులో ఉండేవారు

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

- నేను అదే చేసి ఉంటే... కేటీఆర్ జైల్లో ఉండేవారు
- తనను జైల్లో పెట్టి వేధించారని మండిపాటు
- కేసీఆర్, కేటీఆర్ లను జైల్లో వేయాలని చాలా మంది అడుగుతున్నారని వ్యాఖ్య
- డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీ మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారు



**'మేం కక్షపూరిత రాజకీయాలు చేయాలనుకుంటే కేటీఆర్ ఇప్పటికే చంచల్‌గూడ జైలులో ఉండేవారు'అని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడదు అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.**

హైదరాబాద్,మార్చి27,(నిజం చెపుతాం) అనుమతి లేకుండా ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే రూ.500 జరిమానా విధిస్తారని... డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీ మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారు. రూ.500 జరిమానా వేసే కేసులో జైలులో పెట్టి వేధించారు అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నా బిడ్డ లగ్నపత్రికకు మధ్యంతర బెయిల్ వచ్చినా అడ్డుకున్నారు అని ధ్వజమెత్తారు. కేటీఆర్, కేసీఆర్‌ను జైలులో వేయాలని చాలామంది తమను కోరుతున్నారని...కానీ తనకు అలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదు అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

బీఆర్ఎస్ హయాంలో తనను అక్రమ కేసులు పెట్టి హింసకు గురి చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తీవ్ర వాదులు ఉండే సెల్‌లో తనను ఉంచారు అని అన్నారు. తనను బల్లులు ఉండే సెల్‌లో వేస్తే రాత్రి నిద్రపోయేవాడిని కాదని...ఉదయం ఖైదీలను విడుదల చేసిన తర్వాత ఒక చెట్టు దగ్గర నిద్రపోయేవాడిని అని చెప్పుకొచ్చారు. చివరకు తన బిడ్డ లగ్న పత్రిక రాసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారు అని ఆరోపించారు. బిడ్డల కంటే తండ్రిగా తమకు ఏముంటుంది అని చెప్పుకొచ్చారు. చివరకు తన బిడ్డ లగ్నపత్రిక రాసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ ఢిల్లీ నుంచి లాయర్లను తీసుకువచ్చి వాదనలు వినిపించి దాన్ని కూడా అడ్డుకునే ప్రయత్నం చేశారు అని సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి నేరుగా కళ్యాణ మండపానికి అక్కడ నుంచి నేరుగా మళ్లీ జైలుకు వచ్చానని ఇంతలా తనను ఇబ్బందులకు గురి చేశారు అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

### నన్నుహింసించిన వాళ్లను దేవుడికే వదిలేశా..


నేడు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడలేదు అని చెప్పుకొచ్చారు. తనను బీఆర్ఎస్ ఎంతలా ఇబ్బందులకు గురిచేసిందో యావత్ తెలంగాణ సమాజం చూసిందని అన్నారు

# రాజకీయాల నుంచి తప్పుకుంటా

### కాంగ్రెస్ వచ్చాక అభివృద్ధి కుంటుపడింది

- సిరిసిల్ల, కొడంగల్ నియోజకవర్గాలకు వెళదామన్న కేటీఆర్
- ఏ గ్రామంలోనైనా రుణమాఫీ పూర్తిగా అయినట్లు నిరూపించాలని సవాల్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2




హైదరాబాద్,మార్చి27,(నిజం చెపుతాం) తెలంగాణలో ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, రాజకీయాల నుంచి తప్పుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ, తన సిరిసిల్ల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గాలకు వెళదామని సవాల్ విసిరారు. ఈ నియోజకవర్గాల్లో కూడా ఏ గ్రామంలోనైనా పూర్తిగా రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే అక్కడికక్కడే రాజీనామా చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు ఎవరూ సంతోషంగా లేరని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## రంగారెడ్డి జిల్లాలో కారులో మంటలు

- చేవెళ్ల మండలం కందవాడ స్టేజ్ సమీపంలో ప్రమాదం
- కేసారం గ్రామవాసి చేవెళ్ల నుంచి హైదరాబాద్ వెళు తుండగా ప్రమాదం

2



## రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

- దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులను పూర్తి చేస్తాం
- దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించిన మంత్రులు
- గత ప్రభుత్వం దేవాదులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపణ
- 600 క్యూసెక్కుల నీటిని విడుదల
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2

## ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తాం

- కొనసాగుతున్న రంజాన్ మాసం
- విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఏపీ సర్కారు
- ముస్లింలతో కలిసి నమాజ్ చేసిన చంద్రబాబు



## చెన్నైలో లేవనెత్తిన ఆకాంక్ష హైదరాబాద్‌లో నెరవేరింది

- పారదర్శక డీలిమిటేషన్... న్యాయం, సమానత్వం, సమాఖ్య స్ఫూర్తిని చాటుతుందని వెల్లడి
- తెలంగాణ దారిలో మిగతా రాష్ట్రాలు నడుస్తాయని ఆకాంక్షించిన స్టాలిన్

**- డీఎంకే అధినేత ఎం. కే. స్టాలిన్**



# సుప్రీంకోర్టు మీద పూర్తి నమ్మకముంది

### ఉప ఎన్నికలు రాబోవన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు పాడి కౌశిక్ రెడ్డి కౌంటర్

- తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయన్న కౌశిక్ రెడ్డి
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా తీర్పు వస్తుందని ధీమా

2



హైదరాబాద్,మార్చి27,(నిజం చెపుతాం) తెలంగాణలో ఉప ఎన్నికలు రాబోవన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని అన్నారు. రావని చెప్పడానికి ఇది రేవంత్ రెడ్డి జాగీరు కాదని విమర్శించారు.



2

### అందరికీ ఆహ్వానం పలకడానికి భారతదేశం

# ధర్మశాల కాదు

- విద్య, వైద్యం, పర్యాటకం, వ్యాపార పరంగా వస్తే ఆహ్వానిస్తామని స్పష్టీకరణ
- అక్రమ చొరబాటుదారులకు బెంగాల్ ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపణ
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,మార్చి27,(నిజం చెపుతాం) దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి, హాని కలిగించాలనుకునే వారి పట్ల నరేంద్ర మోదీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వారిని అడుగు పెట్టనివ్వబోమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు.

## కాళేశ్వరంను కూలేశ్వరమని మంత్రులు అనడం సరికాదు

### కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్

- రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు
- గతంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే నీటిని ఇవ్వవచ్చన్న రేవంత్ రెడ్డి
- కాళేశ్వరం కూలిపోతే కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, బస్వాపూర్ ప్రాజెక్టులు ఉండవు



హైదరాబాద్,మార్చి27,(నిజం చెపుతాం) కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును 'కూలేశ్వరం' అంటూ మంత్రులు మాట్లాడటం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలోచన లేకుండా భారీ ప్రాజెక్టును 'కూలేశ్వరం' అని సంబోధించవద్దని కేటీఆర్ హితవు పలికారు. కాళేశ్వరం కూలిపోయిందని చెబుతున్న ముఖ్యమంత్రే, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్?కు నీరు తెస్తానని పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి అపరిచితుడిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కూలిపోతే కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, బస్వాపూర్ ప్రాజెక్టులు కూడా ఉండవని ఆయన స్పష్టం చేశారు.రైతులను పట్టించుకోవడం లేదన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయినా గోదావరి జలాలను వినియోగించే అవకాశం ఉందని ఆయన తేల్చి చెప్పారు. కమీషన్లు, ఫామ్ హౌస్‌ల కోసమే రీడిజైన్ల పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆయన ఆరోపించారు.

# దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులను పూర్తి చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులను ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు.మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ములుగు జిల్లాలోని దేవన్నపేట పంపుహౌస్ వద్ద ఆయన దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించారు.ఒక మోటార్‌ను ప్రారంభించి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఆ నీరు నేరుగా ధర్మసాగర్ రిజర్వాయర్లోకి చేరుకుంది. అనంతరం ఇరువురు మంత్రులు అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ సంవత్సరం చివరికల్లా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.



# ఉప్పల్ లో నిరాశపరిచిన సన్ రైజర్స్ బ్యాటింగ్

మొదటిపేజీ తరువాయి..

250 స్కోరంటే అవలీలగా కొట్టేసే సన్ రైజర్స్ హైదరాబాద్ ఇవాళ అంచనాలను అందుకోలేకపోయింది. లక్నో సూపర్ జెయింట్స్ తో పోరులో కనీసం 200 కూడా స్కోరు చేయలేక 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులతో సరిపెట్టుకుంది. అది కూడా సొంతగడ్డ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ ఈ విధంగా ఆడడం అభిమానులను నిరాశకు గురిచేసింది. ఎస్ఆర్ హెచ్ బ్యాటింగ్ చూస్తే... ఓపెనర్ అభిషేక్ శర్మ (6) ఆరంభంలోనే అవుట్ కాగా, ఆ తర్వాతి బంతికే ఇషాన్ కిషన్ (0) డకౌట్ అయ్యాడు. తొలి మ్యాచ్ లో సెంచరీ సాధించి ఎన్నో అంచనాలతో బరిలో దిగిన ఇషాన్ కిషన్ ఆడిన తొలి బంతికే వెనుదిరిగాడు. ఈ రెండు వికెట్లు శార్దూల్ ఠాకూర్ ఖాతాలోకి వెళ్లాయి. మరో ఎండ్ లో ఓపెనర్ ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడి 28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులతో 47 పరుగులు చేశాడు. నితీశ్ కుమార్ రెడ్డి 32, హెన్రిచ్ క్లాసెన్ 26 పరుగులు చేసినా, భారీ స్కోర్లు సాధించలేకపోయారు. ఈ దశలో అనికేత్ వర్మ సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 13 బంతుల్లోనే చకచకా 36 పరుగులు చేశాడు. అనికేత్ ఏకంగా 5 సిక్సర్లు బాదడం విశేషం. అటు, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కేవలం 4 బంతుల్లోనే 18 పరుగులు చేశాడు. కమిన్స్ 3 సిక్సులు బాది అవేష్ ఖాన్ బౌలింగ్ లో వెనుదిరిగాడు.లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 4 వికెట్లతో రాణించగా... అవేష్ ఖాన్ 1, దిగ్వేష్ రాఠీ 1, రవి బిష్ణోయ్ 1, ప్రిన్స్ యాదవ్ 1 వికెట్ తీశారు.

# కుటుంబ వ్యవస్థ క్షీణతపై సుప్రీంకోర్టు ఆందోళన..

మొదటిపేజీ తరువాయి..

భారతీయ కుటుంబ వ్యవస్థ క్షీణిస్తోందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వసుధైక కుటుంబం అనే భావనను విశ్వసించే మనం సొంత కుటుంబ సభ్యులతోనే కలిసి ఉండలేకపోతున్నామని కోర్టు విచారం వ్యక్తం చేసింది. ఈ ధోరణి ఒంటరి కుటుంబాలకు దారితీస్తోందని వ్యాఖ్యానించింది. ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన పెద్ద కొడుకును ఇంటి నుంచి బయటికి పంపించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కుమారుడు తల్లిని అవమానించాడని లేదా ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని కోర్టు తెలిపింది. ఆస్తికి తండ్రి మాత్రమే యజమాని అని చెప్పలేమని, కుమారుడికి కూడా అందులో వాటా ఉంటుందని కోర్టు



పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవీ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా... తల్లిదండ్రులకు నెలకు రూ.8 వేలు చెల్లించాలంటూ ఆదేశించింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడికి, తల్లిదండ్రులకు మధ్య ఆస్తి వివాదం చెలరేగింది. ఇది కొనసాగుతుండగానే... కల్లూ మాల్ మృతి చెందారు. దాంతో సంతోలాదేవి తన పెద్ద కుమారుడికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఆమె పిటిషన్ పై విచారణ సందర్భంగా కోర్టు కుటుంబ వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది. మనమంతా వసుధైక కుటుంబం అనే భావనను నమ్ముతామని, కానీ కుటుంబ ఐక్యతను కాపాడుకోవడంలో విఫలమవుతున్నామని పేర్కొంది. కుటుంబం అనే భావన కనుమరుగవుతోందని, మనం ఒక వ్యక్తి, ఒక కుటుంబం అనే వ్యవస్థకు చేరువలో ఉన్నామని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది

# భారీ నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి..



ఆటో దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో ఈ ఉదయం నష్టాలతో సూచీలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత బ్యాంకింగ్ స్టాక్స్ లో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి మళ్లాయి. టెలికాం, ఫార్మా, ఆటో సూచీలు మినహా అన్ని సూచీలు ఈరోజు రాణించాయి.

ఈ రోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 317 పాయింట్ల లాభంతో 77,606 వద్ద ముగిసింది. నిఫ్టీ 105 పాయింట్లు పెరిగి 23,591 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**

బజాజ్ ఫిన్ సర్వ్ (3.23%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (2.68%), ఎన్టీపీసీ (1.88%), ఎల్ అండ్ టీ (1.76%), అల్ట్రాటెక్ సిమెంట్ (1.40%).

**టాప్ లూజర్స్:**

టాటా మోటార్స్ (-5.56%), సన్ ఫార్మా (-1.41%), కోటక్ బ్యాంక్ (-0.95%), భారతి ఎయిర్ టెల్ (-0.82%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (-0.40%).

# చెన్నైలో లేవనెత్తిన ఆకాంక్ష హైదరాబాద్‌లో నెరవేరిందన్న స్టాలిన్

మొదటిపేజీ తరువాయి..

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తూ తెలంగాణ శాసనసభ చేసిన తీర్మానంపై తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం. కే. స్టాలిన్ స్పందించారు. చెన్నైలో లేవనెత్తిన ఆకాంక్ష హైదరాబాద్‌లో నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. పారదర్శక డీలిమిటేషన్... న్యాయం, సమానత్వం, సమాఖ్య స్ఫూర్తిని చాటుతుందని వ్యాఖ్యానించారు.కేంద్రం ప్రవేశపెట్టాలని భావిస్తున్న డీలిమిటేషన్ చట్టం ప్రజాస్వామ్య సమతుల్యతను దెబ్బతీసే చర్యను బలోపేతం చేస్తుందని ఆయన విమర్శించారు. చెన్నైలో అఖిలపక్ష సమావేశం, తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం ఆరంభం మాత్రమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం బాటను మిగతా రాష్ట్రాలు కూడా అనుసరిస్తాయని ఆకాంక్షించారు.హైదరాబాద్‌లో రెండో సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశం జరుగుతుందని స్టాలిన్ తెలిపారు. దేశ భవిష్యత్తును అన్యాయంగా మార్చడాన్ని తాము అనుమతించబోమని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయడం ఒక మైలురాయి అని ఆయన పేర్కొన్నారు.

# కాళేశ్వరంను కూలేశ్వరమని మంత్రులు అనడం సరికాదు



మొదటిపేజీ తరువాయి..

కాళేశ్వరం పేరుతో ఎవరెన్ని అక్రమాలు చేశారో నిరూపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇంకా ఎంత కాలం అబద్ధాలు చెబుతారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో నిర్మించిన ప్రాజెక్టులతోనే సాగునీరు అందించవచ్చని, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు అవసరం లేదని ఆయన కుండబద్దలు కొట్టారు.ఈ ప్రాజెక్టులపై నిజనిర్ధారణ కమిటీ వేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, దీనిపై ఏకసభ్య కమిషన్ విచారణ జరుపుతోందని తెలిపారు. ఈ కమిషన్ ఇచ్చే నివేదికను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సభ్యుల ముందు ఉంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు

# రాజకీయాల నుంచీ తప్పుకుంటా: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..



బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అతి తక్కువ సమయంలో అభివృద్ధి చెందిందని కేటీఆర్ అన్నారు. సంక్షేమంలో మానవీయ కోణాన్ని, అభివృద్ధిలో ప్రణాళికాబద్ధమైన దృక్పథాన్ని కలిపి కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ఆయన పేర్కొన్నారు. 2014 నుంచి 2022 వరకు రాష్ట్రాల ఆదాయాలను పరిశీలిస్తే తెలంగాణ స్వయం సమృద్ధి కలిగిన రాష్ట్రంగా ఎదిగిందని కేటీఆర్ అన్నారు.

# అందరికీ ఆహ్వానం పలకడానికి భారతదేశం ధర్మశాల కాదు

మొదటిపేజీ తరువాయి..

**- దురాలోచనతో దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారిని అడుగుపెట్టనివ్వబోమన్న అమిత్ షా**

అందరికీ ఆహ్వానం పలకడానికి భారతదేశం ధర్మశాల కాదని వ్యాఖ్యానించారు. 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025'కి లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, విద్యా, వైద్యం, పర్యాటకం, వ్యాపార పరంగా మన దేశంలోకి విదేశీయులను ఆహ్వానిస్తామని, కానీ దురుద్దేశంతో ప్రవేశించే వారి పట్ల కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని ఆయన అన్నారు.ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని ఆయన వెల్లడించారు. మయన్మార్ నుంచి అక్రమంగా వచ్చే రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల సంఖ్య పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాలతో అలాంటి వారిని దేశంలోకి రానిస్తే అది ఎంతమాత్రమూ సురక్షితం కాదని అన్నారు.బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారులకు సహకరిస్తోందని ఆరోపించారు. వారికి ఆధార్ కార్డులు ఇచ్చి సౌకర్యాలు కల్పిస్తోందని మండిపడ్డారు. చొరబాట్ల నివారణకు కంచె ఏర్పాటు చేయడానికి బెంగాల్ ప్రభుత్వం కనీసం భూమిని కేటాయించలేకపోయిందని విమర్శించారు. అందుకే 450 కిలోమీటర్ల మేర కంచె పూర్తి కాలేదని అన్నారు.ఈ ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతకు, అలాగే 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టు మీద పూర్తి నమ్మకముందన్న పాడి కౌశిక్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

రావని చెప్పడానికి ఇది రేవంత్ రెడ్డి జాగీరు కాదని విమర్శించారు. సుప్రీంకోర్టు మీద తమకు పూర్తి నమ్మకం ఉందని, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా తీర్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మాత్రమే రైతుల సంక్షేమం కోసం పని చేశారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు చాలా చక్కగా ఉండేవని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు మీద ఏడవడం మానివేయాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు

# రంగారెడ్డి జిల్లాలో కారులో మంటలు

మొదటిపేజీ తరువాయి..

**- ప్రమాదాన్ని గుర్తించి కారులో నుంచి దిగిపోయిన రాజశేఖర్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడ స్టేజ్ సమీపంలో ఓ కారులో నుంచి మంటలు చెలరేగాయి. కేసారం గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి చేవెళ్ల నుంచి హైదరాబాద్ వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది.డ్రైవింగ్ చేస్తున్న రాజశేఖర్ రెడ్డి ప్రమాదాన్ని గుర్తించి కారులో నుంచి కిందకు దిగిపోయాడు. దీంతో ప్రాణాపాయం తప్పింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించినట్లు కారు యజమాని తెలిపారు. విషయం తెలియగానే ఘటనాస్థలానికి పోలీసులు చేరుకున్నారు.

# యువత బెట్టింగ్లకు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

**- మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ**



ఆలేరు మార్చి 27 (నిజం చెపుతాం)యువత బెట్టింగ్లకు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మాజీ ఆర్టీఏ మెంబర్ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు పంతం కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టి ఆర్థికంగా కృంగిపోయి అప్పుల పాలై,ఆస్తులు అమ్ముకొని,అవమానాలపాలై ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఎందరో యువత ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకొని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని,అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయవద్దని అన్నారు.లోన్ యాప్ లుకూడా చాలా ప్రమాదంగా మారాయని కొంత మొత్తంలో లోన్ తీసుకుంటే అధిక మొత్తంలో వడ్డీలు వేసి కట్టని వారిపై అసభ్యకరంగా వారి మిత్రులకు కుటుంబ సభ్యులకు పోస్టులు పెట్టడంతో అవమానాలు భరించలేక కొందరు ప్రాణాలు పోగొట్టు కున్నారని ఆవేదన చెందారు.చాలామంది యువకులు భారీ మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నారని అవమానం భరించలేక బయటపెట్టని వారు చాలామంది ఉన్నారని అన్నారు.యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు పెద్దలు గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు.పిల్లలు ఉన్నత శిఖరాలలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందన్నారు.ప్రస్తుతం మత్తు పానీయాలు తాగడం సేవించడం సర్వసాధారణం అయిపోయిందని ఇలాంటి ఆచారాన్ని వదులుకొని సన్మార్గంలో నడిచినప్పుడే సమాజం మనల్ని గౌరవిస్తుందన్నారు.ఏది ఏమైనా యువతే దేశానికి భావి భారత పౌరులు కాబట్టి సన్మార్గంలో నడిచినప్పుడే అన్ని రంగాలలో మంచి జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని హామీ

మొదటిపేజీ తరువాయి..



ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతుండడంతో ఏపీ ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు. వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కూటమి పాలనలో ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతామని హామీ ఇచ్చారు. పేదలతో నేనుండాలనేదే నా జీవితాశయం అని స్పష్టం చేశారు. పేదవాళ్లను పైకి తీసుకువచ్చేందుకే ఈ నెల 30న పీ4 అమలుకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు.

# పాఠశాలను సందర్శించిన ఎంఈఓ భాస్కర్




వలిగొండ మార్చి 27 (నిజం చెపుతాం)మండల పరిధిలోని నాగారం గ్రామంలో గల యుపిఎస్ పాఠశాలను ఎంఈఓ సుంకోజు భాస్కర్ గురువారం సందర్శించి విద్యార్థుల విద్య ప్రమాణాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. విద్యార్థులను అభినందిస్తూ ఏడవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్ బహూకరించడం జరిగింది. భవిష్యత్తులో కూడా తన వంతు సహకారం ఉంటుందని విద్యార్థులు వీటిని ఉపయోగించుకోవాలని, ఉన్నత విద్యను అభ్యసించాలని, విద్యకు, ఆటలకు, అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి, ఉపాధ్యాయులు గులాం జిలాని, జి. స్వామిరాజు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోవర్ధన్ కి వాటర్ బెడ్,5000 వేల రూపాయల ఆర్థిక సహాయం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నర్సింహ్మ





సంస్థాన్ నారాయణపురం,వెంకంభావితండా,మార్చి27,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వెంకంభావి తండాకు చెందిన పానుగోతు గోవర్ధన్ నాయక్ గత 10 పది సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడి తన వెన్నెముకకు తీవ్ర గాయమై నడవలేనటువంటి పరిస్థితి లో ఉన్నాడు.ప్రస్తుతం ఎండల వలన ఎండ తీవ్రతకు నిద్రించడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో గోవర్ధన్ నిద్రించడానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో వాటర్ బెడ్,మరియు 5,000 ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ్మా.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుండగోని మైసయ్య వర్ధంతి నిర్వహించిన బిజెపి పార్టీ నాయకులు





గట్టుపల్, తెరట్ పెల్లి,మార్చి27,(నిజం చెపుతాం):గట్టుప్పల్ మండలం తెరట్పల్లి గ్రామంలోని గుండగోని మైసయ్య బాబాయ్ 27వ వర్ధంతి కార్యక్రమం గట్టుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల కోసం పోరాడుతున్నటువంటి బడుగు బలహీన వర్గాల నాయకుడిని అకారణంగా చేనేత కార్మికుల సమస్యల పరిష్కార కోసం గ్రామ గ్రామాన తిరుగుతూ తీరేట్పల్లి గ్రామానికి రావడం చూసినటువంటి నక్సలైట్లు కిరాతకంగా కాల్చి చంపి పేద ప్రజలకు తీరని అన్యాయం చేయడం జరిగింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం,జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య,జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య,జిల్లా నాయకులు వంగరి రఘు,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లప్ప,బండమీద కిరణ్,కంటాల బ్రహ్మయ్య,గూడూరు మంజునాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు కిషన్ నాయక్



సంస్థాన్ నారాయణపురం,మార్చి27,(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యువతియువకులు వారి అర్హతలను బట్టి ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు కిషన్ నాయక్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఆర్థిక చేయూతను అందించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారని తెలిపారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా... డా.కంకాల ఎలేందర్



ఉమ్మడి నల్లగొండ బ్యూరో,మార్చి27(నిజంచెపుతాం) తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.ఈ కమిటీలో యాదాద్రి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,కురుమ ముద్దుబిడ్డ డాక్టర్ కంకల ఏలేందర్ ను దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ రాష్ట్ర కమిటీ సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా ఎలేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించినందుకు ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మరియు బీసీ సంక్షేమ సంఘానికి,కురుమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

## షబ్- ఏ - ఖదర్ - తరావిహ్ నమాజ్.. రంజాన్ ప్రత్యేక ఇబాదత్

డిండి మార్చి 27, నిజం చెపుతాం ఇస్లాం ధర్మంలో రంజాన్ నెల అత్యంత పవిత్రమైనదిగా ప్రకటించబడుతుంది ఈ నెలలో రోజంతా ఉపవాసం పాటించడం ముస్లింలకు విదిగా ఉంటుంది ఇందులో భాగంగానే మసీదులలో 30 రోజులపాటు రాత్రి విశా నమాజ్ తర్వాత 20 రకాతుల తరలి నమాజ్ చదువుతారు అలాగే రాత్రి వేళల్లో అల్లా ఉపాసనలో గడపడం ఎంతో మహత్యమైనదిగా చెప్పబడింది ఇది బంధంలో మాత్రమే ప్రత్యేకంగా చేయబడే సున్నత్ ఎ మోఖేదా (శక్తివంతమైన సున్నత్) గా భావించబడుతుంది తరాబి రంజాన్ నెల రాత్రులను పవిత్రతతో నింపుతూ అల్లాహ్ దానంలో మరింత మునిగే అవకాశం కల్పించే ఇబాదత్ తరాబి నమాజ్ ప్రాముఖ్యతను నది మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులలో వివరించారు ఆయన స్వయంగా ఈ నమాజ్ ను చేపట్టడం తన అనుచరులను దీని పాటించేలా ప్రోత్సహించడం జరిగింది అనేక మసీదులలో ఇమాములు ప్రతిరోజూ ఒక భాగం (పారా) చొప్పున రంజాన్ మాసము తిలావత్ చేస్తారు తరాబి నమాజ్ అల్లాహ్ క్షమాపణను పొందటానికి గొప్ప మార్గం గా నిర్దేశించబడింది ఈ ప్రత్యేక ప్రార్థన ద్వారా పాపాల నుండి విముక్తి పొందే అవకాశం లభిస్తుందని నమ్ముతారు అల్లాహ్ కు దగ్గరయే అత్యుత్తమ మార్గాల్లో తరాబి ఒకటి అని ఇస్లామియా పండితులు చెబుతారు అని



ఖురాన్ లో పేర్కొనబడింది కాబట్టి వీలైనంత వరకు ముస్లిం సోదరులు తరాబి నమాజ్ లో పాల్గొంటూ అల్లాహ్ కృపను పొందేలా ప్రతి ఒక్కరు శ్రమిస్తుంటారు తరాబి నమాజ్ కేవలం ఓ భౌతిక ప్రక్రియ కాదు అది మన ఆత్మను మనిషి హృదయాన్ని మార్చగలనేది నిజం.

### తరావిహ్ నమాజ్ మొత్తం 20 రకాతులు..

తరావిహ్ నమాజ్ మొత్తం 20 రకాతులు చదవడం ఉంటుంది ప్రతి రెండు రకాలు పూర్తయిన తర్వాత సలాం చెప్పడం సున్నత్ దీనిని ఇమామ్ వెనుక జమాత్ లోను చదవవచ్చు లేదా ఒంటరిగా తహజూద్ లాగా చేసుకోవచ్చు ప్రతిరోజు రాత్రి ఇషా నమాజ్ పూర్తయిన తర్వాత తరావిహ్ ప్రారంభమవుతుంది దీనికి ప్రత్యేకమైన నియత అవసరం ఇది పూర్తయిన తర్వాత వితర్ నమాజ్ కూడా చదవడం సున్నత్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాటల ప్రకారం తరావిహ్ నమాజ్ వల్ల అనేక ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఉంటాయని హదీసులలో పేర్కొన్నబడింది దీనిని భక్తితో చేయగలిగిన వారు అల్లాహ్ నుంచి విశేషమైన క్షమాపణలు పొందగలరు ఈ నమాజ్ ద్వారా రంజాన్ రాత్రులను అల్లాహ్ జ్ఞాపకంలో గడిపిన వారికి గొప్ప ప్రతిఫలం లభిస్తుందని హదీసులు చెబుతున్నాయి ఇస్లామియా ఆచారాలను తరావిహ్ ఒక ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది ఇది ముస్లింలకు తాహజ్జుద్ నమాజ్ వంటి గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది ముఖ్యంగా రమజాన్ చివరి పది రాత్రుల్లో దీనిని మరింత భక్తిశ్రద్ధలతో పాటించడం సుప్రసిద్ధ ఆచారం ముస్లింలందరూ దీనిని పాటించడం వల్ల రాత్రి సమయాన్ని సత్కార్యాలలో గడిపిన వారికి లిఖించబడతారు అందువల్ల రమజాన్ పుణ్య నెలలో తరావిహ్ నమాజ్ నిర్వహించడం ముస్లింలకు గొప్ప అనుగ్రహం గా ఉంటుంది ఇది అల్లాహ్ ముస్లింలకు గొప్ప అనుగ్రహంగా ఉంటుంది ఇది అల్లా క్షమాపణలు పొందే సాధనంగా మారుతుంది ప్రతి ఒక్కరు తమ స్థాయిలో దీని పాటించి రంజాన్ ను అత్యధికంగా సఫలీకృతం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తుంటారు.



**అబ్దుల్ ఖాదర్, నిజం చెపుతాం రిపోర్టర్, డిండి మండలము.**

## దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

### -చైర్మన్ గా గంజి అశోక్

వలిగొండ మార్చి 27 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి గురువారం దేవస్థానం ఆవరణలో దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డిలు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం నూతన పాలకమండలి కృషి చేయాలని దేవాలయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీరామనవమి, వెంకటేశ్వర స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి దేవాలయ ప్రతిష్టను పెంచాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం నూతన చైర్మన్ గంజి అశోక్, డైరెక్టర్లుగా ఎడవెల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, కల్వల లింగస్వామి, మల్లం హరిప్రసాద్, పోగులకొండ ఆదిత్య శర్మ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, గ్రామశాఖ



అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి, బత్తెపు అంజయ్య, మల్లం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కల్కూరి చంద్రయ్య, వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉక్కుర్తి చంద్రయ్య, బూడిద పాపయ్య, బూడిద బిక్షమయ్య, ఎడవల్లి మల్లేశం, పరకాల ముత్యాలు, పిట్టల గణేష్, బై సైదులు,



కలుకూరి హరికృష్ణ, నానమాల ఉప్పలయ్య, గంజి రామకృష్ణ, చిట్టోజు వెంకట నారాయణ చారి, సీత శంకర్, బొమ్మ నరసింహ, కొడితల విజయ, బూడిద సుగుణమ్మ నరసింహ, ఎడవల్లి నరసింహ, కడవేరు యాదగిరి, వేముల మణికాంత్, చేగూరి హరిప్రసాద్, బొడిగ చంద్రమౌళి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి-ఏఐవైఎఫ్

### - అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్)

మోటకొండూరు: మార్చి 27(నిజం చెపుతాం)మోటకొండూరు 3వ మండల మహాసభ మండల అధ్యక్షులు బీరకాయల మధు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్ పెరబోయిన మహేందర్ మాట్లాడుతూ...మోటకొండూరు మండలంలో నిరుద్యోగ సమస్య చాలా ఇబ్బందికరంగా ఉన్నదని మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రీమియర్ ఎక్స్ప్లోజీవ్ కంపెనీలో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్తో పాటు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించింది కానీ నేటి వరకు అమలు చేయలేదు అని అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని అన్నారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మాట్లాడుతూ...కేంద్రంలో అటు బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టులు ఉన్న నియామకాలు మాత్రం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.పాలకుల అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని అన్నారు.అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది.గౌరవ అధ్యక్షులుగా ఆలేటి బాలరాజ్,అధ్యక్షులుగా బీరకాయల మధు,ఉపాధ్యక్షులుగా గట్టి పాముల సునీల్,మారబోయిన దేవరాజ్,ప్రధాన కార్యదర్శిగా బోలగాని అశోక్,సహాయ కార్యదర్శిలుగా మంచాల మచ్చ గిరి,ఇందిరియాల రేవతి,కోశాధికారిగా గట్టి కొప్పుల శ్రీకాంత్,గంధ మల్ల రాకేష్,బీరకాయల గణేష్,తోపాటు 21 మంది కౌన్సిల్,9మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా




ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగని మాణిక్యం,నల్ల రాములు,బోగారం పాండు,సాయికుమార్, శ్రీనివాస్,రమేష్,వినయ్ కుమార్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకంలో భాగంగా అన్ని వర్గల కులాల వారికి స్వయం ఉపాధి

### - ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 27(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకంలో భాగంగా అన్ని వర్గల కులాల వారికి స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా సుమారు 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది. దీనిలో భాగంగా సుమారు 60శాతం నుంచి 80శాతం వరకు సబ్సిడీ అందిస్తోంది.రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుకీ కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు:- ఆధార్ కార్డ్,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి,పాన్ కార్డు,పాస్పోర్ట్ సైజ్ ఫొటో లబ్ధిదారుడి యొక్క ఫోన్ నంబర్,ముఖ్య సమాచారం:- ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం కలదు.ఉపాధి అంశాలకి సంబందించిన పథకాలు:-వ్యవసాయ అంశాలు,ఎద్దుల బండ్లు,ఆయిల్ ఇంజిన్,పంప్ సెట్,ఎయిర్ కంప్రెషర్,పత్తి సేకరణ యంత్రం,వేరుషనగ మిషన్,వర్మీ కంపోస్ట్,ఆయిల్ ఫామ్ పంట,పశుపోషణ,గేదెలు,ఆవులు,డైరీ ఫారం,కోడిగుడ్ల వ్యాపారం,చేపల వ్యాపారం,మేకల పెంపకం,పాల వ్యాపారం,పౌల్ట్రీ ఫారం,గొర్రెల పెంపకం,సొంత వ్యాపారం,ఎయిర్ కూలర్ల వ్యాపారం,స్టీల్ సామాన్ల వ్యాపారం,ఆటోమొబైల్ షాపు,బేకరీ షాపు,గాజుల దుకాణం,హెయిర్ కటింగ్ షాపు,బుట్టల తయారీ షాపు,బ్యూటీ పార్లర్ షాపు,జనరల్ స్టోర్,ఇటుకలు తయారీ వ్యాపారం,డిష్ టీవీ ల ఏర్పాటు,వడ్రంగి షాపు,సీసీ కెమెరాల రిపేర్ షాప్,ఎలక్ట్రిక్ షాపు,ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం,మగ్గం టైలరింగ్,చెప్పులు అమ్మే దుకాణం,పండ్ల వ్యాపార కేంద్రం,పండ్ల రసాల దుకాణం,బట్టల దుకాణం,కిరాణం జనరల్ స్టోర్,జనరేటర్ షాప్,గిఫ్ట్ ఆర్టికల్ షాప్,బంగారు నగల దుకాణం,పిండి గిర్ని కేంద్రం,హోటల్ ఏర్పాటు,ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు,ఐరన్ బిజినెస్,లేడీస్ కార్నర్,లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్,పేపర్ ప్లేట్ల తయారీ,లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం,అగరబత్తుల తయారీ,మినీ సూపర్ బజార్,మెడికల్ అండ్ జనరల్ స్టోర్,ఆటో టిఫిన్



సెంటర్,మోటార్ మెకానిక్,మోటార్ అండ్ పైప్ లైన్,మటన్ షాపు,పాన్ షాపు,పేపర్ బ్యాగుల తయారీ,ఫోటో అండ్ వీడియో షాపు,పిండి గిర్ని,ఫిల్టర్ వాటర్ కేంద్రం,రెడీమేడ్ బట్టల దుకాణం,చీరల వ్యాపారం,స్లాబ్ కటింగ్ మిషన్,స్ప్రే పెయింటింగ్ మిషన్,స్టీల్ అండ్ సిమెంట్,స్టిచింగ్ మిషన్ లాంటిపై ఆన్లైన్ లో అర్హులైన వారందరూ చేసుకోగలరని తెలిపారు.

# భువనగిరి డీసీపీ ఆకాంక్ష యాదవ్ ను సన్మానించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ సంఘం నాయకులు

**- గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి**

**- పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**

చౌటుప్పల్,మార్చి 27(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్ ను డిసిపి ఆఫీసులో బట్టు రామచంద్రయ్య, కొడాలి వెంకటేష్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ లు మర్యాదపూర్వకంగా డీసీపీని కలిసి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని,త్వరలో ఎన్నికకు ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోనవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని,మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డాల్ఫిన్ హోటల్ స్వర్ణగిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఈ సమావేశంలో బిఎస్పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సామాజికవేత్త కొడారి వెంకటేష్,ఎడ్ల మహాలింగం,శరత్ యాదవ్, ధనంజన్న,వట్టెం మధు,సాయిరాం,శంకర్,వంశీ,హరికృష్ణ గౌడ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన డిపో మేనేజర్ కు సత్కారం



యాదగిరిగుట్ట,మార్చి27(నిజంచెపుతాంచెపుతాం) యాదగిరిగుట్ట ఆర్టీసీ నూతన డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణను ఆర్టీసీ యూనియన్ నాయకులు డిపోలో గురువారం శాలువాతో సన్మానించి, స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు డొంకెన వెంకటేష్ గౌడ్, మురళి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మార్చి 27 (నిజం చెపుతాం) మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల ముత్తి లింగమ్మ అనారోగ్యంతో మరణించగా గురువారం మృతురాలి కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక గ్రామ ప్రముఖులు, యువత, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎం.డి. మజీద్



రామన్నపేట మార్చి 27 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది ఎం.డి. మజీద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చీఫ్ ఎలక్షన్ అధికారి వై. కృష్ణారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ దంతూరి సత్తయ్య రామన్నపేట బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులుగా నిర్వహించి వారు అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నికకు ఆమోదం తెలిపారు. రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎండి మజీద్, ఉపాధ్యక్షులుగా యాదాసు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా జి. మొగిలయ్య, జాయింట్ సెక్రటరీగా సంగిశెట్టి బాలరాజు, కోశాధికారిగా బి. డేవిడ్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కార్యదర్శిగా బి. దినేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లుగా ఎల్లా శ్రీశైలం, నోముల స్వామి, కూనూరు శ్రీనివాస్, గుంటోజు కనక చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. రామన్నపేట న్యాయవాదులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులకు నూతన అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డెర గూడెంలో ఘనంగా ఈదమ్మ బోనాలు





డిండి (గుండ్లపల్లి) మార్చి 27 నిజం చెపుతాంన్యూస్ వడ్డెర గూడెంలో ఘనంగా ఈ దమ్మా బోనాలు అమ్మవారికి ఊరంతా బోనాలు సమర్పణ చల్లగా చూడాలని వేడుకున్న గ్రామ ప్రజలునల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలంవవిల్ కోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామంలోప్రతి ఏడాది కన్నుల పండుగలా వడ్డెర లు భక్తి శ్రద్ధలతో జరుపుకొనే ఈధమ్మబోనాలపండుగా ఈ సం, కూడ గురువారం ఘనంగా నిర్వహించారు వూరి మహిళలు బోనాలు ఎత్తుకొనిడప్పు చప్పుళ్ళతో భారీ జన సందోహం నడుమ పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఊరంతా భేదాభిప్రాయాలు లేకుండా అందరూ ఏకతాటి పై ఈ పండుగను జరుపుకోవడం విశేషం.చిరకాలం అమ్మవారి ఆశీస్సులు తమపై చల్లని దీవెనలు వుండాలని పాడిపంటలతో అన్ని విధాలా ప్రజలు బాగుండేలా ఆశీర్వదించాలని గ్రామపెద్దలు ఈదమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఓర్సు ముత్యాలు,మాజీ ఎంపీటీసీ ఒర్సు అంజయ్య, బత్తుల శ్రీను,వెంకటయ్య,సర్పంచేంకట్య,తిరుపతయ్య,జగన్,వెంకటయ్య,,గణేష్, లక్ష్మీనారాయణ,రాములు,,నహదేవ్,రమేష్,బుచ్చయ్య,పెద్ద వెంకటయ్య,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువత గ్రీన్ ఎనర్జీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పట్టు సాధించాలి

**- డైట్ లో ఐఈఈఈ సహకారంతో నేషనల్ కాన్ఫరెన్స్..**




నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అనకాపల్లి జిల్లా): అనకాపల్లి జిల్లా స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం, ఐ.ఈ.ఈ.ఈ మరియు ఐ.ఎస్.టి.ఈ ప్రొఫెషనల్ బాడీ వారి సంయుక్త భాగస్వామ్యంతో మార్చి 26న "నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ %ూ×% అప్లికేషన్స్ ఇన్ ఎలక్ట్రికల్ సైన్సెస్-2025" జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ.ఈ.ఈ.ఈ చైర్ మరియు డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆంధ్రప్రదేశ్, డాక్టర్ వి. సందీప్ విచ్చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పారిశ్రామిక రంగంలో ముఖ్యంగా స్మార్ట్ గ్రిడ్స్ , మైక్రో గ్రేడ్స్ మరియు ఎలక్ట్రికల్ వెహికల్స్ రంగాలలో ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. యువత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు గ్రీన్ ఎనర్జీ వంటి అంశాలపై పట్టు సాధించాలని తద్వారా వారి ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని తెలిపారు. కళాశాల చైర్మన్ శ్రీ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఐ.ఈ.ఈ.ఈ ప్రపంచంలోనే ఉన్నతమైన సంస్థ అని డైట్ కళాశాలలో ఐ.ఈ.ఈ.ఈ చాప్టర్ చాలా చురుకుగా ఉంటూ అనేక సాంకేతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని ప్రపంచ స్థాయిలో నిర్వహించబడే ఐ.ఈ.ఈ.ఈ ఎక్స్ట్రీమ్ వంటి పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు పరిశ్రమల రంగాలలో వస్తున్న నూతన సాంకేతిక ఆవిష్కరణలను గురించి తెలుసుకొని విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠ రావు మాట్లాడుతూ ఈ సదస్సుకు దేశంలోని అనేక ప్రఖ్యాత విద్యాసంస్థల నుంచి 300 పైగా పరిశోధన పత్రాలు రాగా అందులో 196 పరిశోధన పత్రాలను వాటి నాణ్యతను ఆధారంగా తీసుకొని ప్రచురించడానికి ఎంపిక చేసామని తెలిపారు. ఉత్తమ పరిశోధన పత్రాన్ని సమర్పించిన వారికి ప్రోత్సాహకరంగా నగదు బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ సదస్సు మార్చి 26, 27 తేదీలలో ఆఫ్ లైన్ మరియు ఆన్లైన్ పద్ధతుల్లో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ ప్రసాద్ రెడ్డి, ఎలక్ట్రికల్ విభాగాధిపతి మరియు కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ గోపాలమ్మ, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కన్వీనర్ డాక్టర్ రమణ కుమార్ జోగ, డీన్ అకాడమిక్స్ కృష్ణ నాగ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షిత కాకినాడకు ప్రభుత్వ ఆర్థిక ప్యాకేజీ కల్పించాలి

**- ముఖ్యమంత్రి డిప్యూటీ సిఎం ప్రత్యక్షంగా జోక్యం వహించి అదుపు తప్పిన పరిస్థితులు చక్కదిద్దాలి. పౌరసంక్షేమసంఘం**





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 27 :-ఒక వైపు డంపింగ్ యార్డుకు చేరని 30 శాతం చెత్తకుప్పలు మరోవైపు క్లీనింగ్ కరువైన 40శాతం దుర్గంధపు మురుగు కాలువలు వీటికి తోడుగా 50శాతం వెలగని వీధి దీపాలతో రంగుమారిన కలుషిత జలాల లీకేజీల కుళాయి నీళ్లతో సినిమా రోడ్ లోని ప్రధాన కార్యాలయం మనుగడ లేకుండా తయారైన దుస్థితిలో పేరు గొప్ప తీరు దిబ్బ చందాన స్మార్ట్ సిటీ నిర్వహణ తీవ్రంగా తల్లడిల్లుతోంది. సురక్షిత కాకినాడ నగరానికి ఏమయ్యిందన్న ఆందోళన చెందుతున్న పరిస్థితి సర్వత్రా వుందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టి 10 నెలలయినా కాకినాడలో పౌర సౌకర్యాల కల్పన ఏమాత్రం మెరుగవ్వ లేదన్నారు. ఒకటి రెండు సమస్యలయితే పిర్యాదు చేయవచ్చు అడుగడుగునా సమస్యలుంటే ఎన్నింటి కోసం పిర్యాదు చేయాలన్న అసహనం స్థానికుల్లో వుందన్నారు. పాలక వర్గం లేనందున జవాబుదారీ తనం అవసరం లేదన్నట్టుగా మూడేళ్లుగా కార్పోరేషన్ బడ్జెట్ ప్రకటించకుండా దాపరికం చేస్తున్న తీరు వలన స్థానిక నిర్వహణ పూర్తిగా అదుపు తప్పిందన్నారు. ఆర్థిక మాంద్యం అదనపు ఆదాయప్రణాళికలు కరువవ్వడం ప్రభుత్వం వాడుకున్న నిధులు జమచేయక పోవడం ప్రభుత్వ భవనాల ఆస్తిపన్ను కుళాయి పన్ను వసూళ్లు నిలిచి పోవడం స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల కాకపోవడం కారణంగా అదుపు తప్పిన దుబారా జరిగిన నిర్వాకంతో కాకినాడ నగర పాలక సంస్థ పూర్తిగా కుదేలైన దుస్థితిని గాడిన పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రమణరాజు డిమాండ్ చేశారు. మూడేళ్లుగా ఆర్థిక సంఘం నిధులు రాకుండా విలీన గ్రామాల పెండింగ్ తో ఎన్నికలు జరగని దురదృష్టం.. జిల్లా కేంద్రానికి పట్టిన గ్రహణంగా వుందన్నారు. కనీసంగా ప్రత్యేక అధికారిసమీక్ష గ్రీవెన్స్ హామీ ఇచ్చిన అఖిలపక్షం నిర్వహణ కరువయ్యాయన్నారు. సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే ఎంపీ రాజ్య సభ సభ్యులు శాసన మండలి సభ్యులు కమీషనర్ తో సమావేశం కావడం ద్వారా నగర వెతలు తీర్చే ప్రయత్నం చేయకపోవడం మంచిది కాదన్నారు. స్థానిక ఎన్నికలు వస్తే ప్రచారం నిర్వహించే చట్టసభల ప్రతినిధులు కార్పోరేషన్ లో పౌర సౌకర్యాల కల్పనకు ఎందుచేత సమీక్షలు చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి డిప్యూటీ సి ఎం కలుగజేసుకోకుం టే వర్షాల కాలం నాటికి కాకినాడ కార్పోరేషన్ గతం కంటే ఎక్కువగా ముంపుకు గురయ్యి మరింత అగమ్యగోచరం గా మారే అవస్థలు వర్ణనాతీతంగా వుంటాయన్నారు. సురక్షిత నగరంగా కాకినాడ మెరుగవ్వాలంటే సంపూర్ణ పౌర సౌకర్యాల కల్పనకు ప్రభుత్వఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ సిటీగా అప్ గ్రేడ్ చేసి మాస్టర్ ప్లాన్ చేపట్టాలని కోరారు.

# ఆర్టీసి కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం

**- మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం,మార్చి27,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో రాష్ట్రంలోని ఆర్టీసి కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం వుంటుందని,వారి సంక్షేమానికి కట్టుబడి వుంటామని రాష్ట్ర భూగర్భ, గనులశాఖా మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నం ఆర్టీసి డిపోలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసి డిస్పెం న్సరీని గురువారం మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొల్లురవీంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం కారణంగా ఆర్టీసి కార్మికులు చాలా నష్టపోయారని ఆరోపించారు.విలీనం పేరుతో ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు.ఆర్టీసీని లాభాల బాట పట్టించే విధంగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు చెప్పారు.అందుకు ఆదాయ మార్గాలు ఎదుర్కోవాల్సి ఉందని స్పష్టం చేశారు.అందులోభాగంగా ఆర్టీసి కార్గోను మరింత మెరుగు పరిచి,ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.అలాగే ఆర్టీసి కార్మికుల యోగక్షేమాలు కూడా మాకు ఎంతో అవసరమని చెప్పారు.ప్రయానికులకోసం ఎంతో శ్రమించే కార్మికులకు అండదండలు అందిస్తామని అన్నారు.అందులో భాగంగానే మచిలీపట్నం డిపోలో డిస్ పెన్సరీ ఏర్పాటు చేయటం అభినందనీయం అని హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఆర్టీసిలో 50 వేలమంది దాక రెగ్యులర్ ఉద్యోగులు వుండగా,మరో 8 వే ఓప్పంద ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు.ఎంతో చరిత్ర కలిగిన ఆర్టీసీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఏం. డి.ద్వారకా తిరుమల రావు,చైర్మన్ కొనకళ్ళ నారాయణ,బందరు టిడిపి అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,టిడిపి నాయకులు కొనకళ్ళ బుల్లయ్య,జనసేన నాయకులు బండి రామకృష్ణ,పలువురు టిడిపి, జనసేనా,నాయంకులు,కార్యకర్తలు,ఆర్టీసి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి

**- కాకినాడలో ఎర్రటి ఎండలో కదం తొక్కిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు.**
**- సమస్య పరిష్కరించకపోతే ఛలో విజయవాడ నిర్వహిస్తాం - డివైఎఫ్ఐ**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 27 :-రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ప్రభుత్వం వెంటనే స్పందించి కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని లేని పక్షంలో ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం కాకినాడలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ముందుగా కాకినాడ నగరంలో బాలాజీ చెరువు సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న మాట్లాడు గత ప్రభుత్వం 2022 నవంబర్ 28న 6100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, జనవరిలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకు 4.52 లక్షల మంది అభ్యర్థులు హాజరైయ్యారు. ఇందులో 92 వేల మంది అర్హత సాధించారని, రెండేళ్లు సుదీర్ఘ పోరాటం తర్వాత ఫీజికల్ ఈవేంట్స్ నిర్వహించారు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఒరిగింది ఎమి లేదని అన్నారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 20వేలు దాక పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరి వాటి సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, రూం అద్దెలు కట్టలేక, పుస్తకాలు కోనలేక, భార్యను,






కుటుంబాన్ని వదిలేసి చదువుకుంటుటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటున్నారు. యువగళంలో లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ అధికారంలోకి రాగానే గోంతు ముగబోయిందిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పిడి ప్రసాద్, జిల్లా నాయకులు టి. రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతతో ఆటలు ఆడుతోందన్నారు. పది నెలలో ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల ఇలాగే వ్యవహరిస్తే పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు పవన్, నాయుడు, వేణుగోపాల్, ప్రవీణ్, వినీత్, సురేష్, హరీష్ కుమార్, జగన్, రామారావు, కృష్ణ, జగన్నాథరావు, పూర్ణ, శ్యాంబాబు వందలాదిమంది పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కోనసీమ జిల్లా కొత్తపేట నిజం బ్యూరో( రామరాజు) మార్చి 27:-గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం వాడపాలెం కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.కొత్తపేట,రావులపాలెం,ఆత్రేయపురం,ఆలమూరు మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అలాగే గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సత్యానందరావు అధికారులను ఆదేశించారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 27:-గ్లోబల్ స్టార్, హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ సిటీ చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రామ్ చరణ్ 40వ జన్మదిన సందర్భంగా గురువారం కాకినాడలోని రోటరీ బ్లడ్ బ్యాంకులో ఈ కార్యక్రమాన్ని ఫాన్స్ నగర అధ్యక్షుడు చింతకాయల చిన్ని ఆధ్వర్యంలో 35వ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులు పంచారు. ఇదే విధంగా కాకినాడ నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. భవిష్యత్తులో హీరో రామ్ చరణ్ పేరు మీదగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆంధ్ర, తెలంగాణలో ఇదే కార్యక్రమాలు తమ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు చింతకాయల చిన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కామరాజు, అభిమానులు ఐ రవి, కోడి శ్రీను, సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, సాడే ఆనంద్, రౌతు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి రూరల్ ఎంపీటీసీలు జనసేనలో చేరిక...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 27 :-కాకినాడ రూరల్ మండలానికి చెందిన వైస్సార్సీపీ 6 ఎంపీటీసీ లు నేడు తెనాలి జనసేన పార్టీ .కార్యాలయం లో కాకినాడ రూరల్ ఎం.ఎల్.ఎ శ్రీ పంతం నానాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సిద్ధాంతాలకు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వానికి, కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులు జనసేన పార్టీ పి ఎ సి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ సమక్షంలో వారి అనుచరులతో జనసేన పార్టీ లో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానం పలికారు.. 1)వాసంశెట్టి సత్యవతి ఎంపీటీసీ గంగనపల్లి
2)కేత సూర్య చంద్ర ఎంపీటీసీ
3)గుత్తుల శ్రీను ఎంపీటీసీ సర్పవరం
4)మామిడాల నాగ చక్రం ఎంపీటీసీ రేపూరు
5)బందెలి విరీష తిమ్మాపురం (ఎంపీటీసీ) వైస్ ఎంపీపీ
6)గుత్తుల సత్తిబాబు ఎంపీటీసీ నేమం వారు చేరిన వారిలో ఉన్నారు...
ఈ కార్యక్రమం లో కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎంపీటీసీ లు, జనసేన నాయకులు పాల్గొన్నారు

## శ్రీ అభయాంజనేయ స్వామి హుండి లెక్కింపు



మచిలీపట్నం,మార్చి27,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో . మచిలీపట్నం సుల్తాన్ నగరంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామివారి హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు.హుండీ ద్వారా 74,098 వేలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.వి. గోపాల రావు తెలిపారు.రెండునెలల 24 రోజులుకుగాను హుండీ ద్వారా ఈ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ బందరు డివిజన్ తనిఖీ అధికారి కె.శ్రీనివాస్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది ,భక్త బృందం పాల్గొన్నారు.

# కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి...

**- కేంద్ర ప్రభుత్వానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి..**
**- కొల్లేరు ప్రజల పక్షాన లోక్ సభలో గళం విప్పిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (ఏలూరు జిల్లా): కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ద్వారా అక్కడ నివసిస్తున్న ప్రజలకు భరోసా కల్పించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కొల్లేరు ప్రజల పక్షాన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం లోక్ సభలో గళం విప్పారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కొల్లేరు ప్రాంతంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు దీర్ఘకాలికంగా జీవనం సాగిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కొల్లేరు సరస్సు ప్రముఖ పర్యాటక ప్రాంతంగా ఉందని, ఇక్కడికి దేశ విదేశాల నుంచి వచ్చే పక్షులను చూసేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆసక్తి చూపుతారని ఎంపీ మహేష్ కుమార్ ప్రస్తావించారు. కొల్లేరు ప్రాంతానికి హద్దులు నిర్ణయించాలని, ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో నిర్దేశించిన పరిమితులు ఈ ప్రాంత రైతులు, ప్రజలపై తీవ్ర ప్రభావం చూపించిందని, సన్న, చిన్నకారు రైతులు సుమారు 21 వేల ఎకరాల భూములు కోల్పోతున్నారని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొల్లేరు ప్రజలు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వంతో



సంప్రదింపులు జరుపుతున్న విషయాన్ని ఎంపీ మహేష్ కుమార్ ప్రస్తావించారు. కొల్లేరు సమస్య తరచూ సుప్రీంకోర్టులో విచారణకు వస్తున్నా, ఇక్కడి ప్రజలు, రైతుల వ్యక్తిగత సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎంపీ మహేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ పునరావృతం అవుతున్న కొల్లేరు సమస్య వల్ల ఇక్కడి ప్రజలు మనుగడ సాగించడం ప్రశ్నార్థకంగా మారిందని, ఇదే కొనసాగితే వలసలు వెళ్లే పరిస్థితి తలెత్తుతుందని ఎంపీ మహేష్ కుమార్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర అటవీ శాఖ మంత్రి జోక్యం చేసుకొని కొల్లేరు ప్రజల దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభ్యర్థించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి లోకేష్

**- ఒక్క మెసేజ్ తో ఒకరికి ప్రాణదానం..**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మరోసారి మానవత్వం చాటుకున్నారు. సోషల్ మీడియాలో తన దృష్టికి వచ్చిన సమస్యలపై వేగంగా స్పందిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సాయం చేస్తున్నారు. లోకేష్ సేవాగుణంపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా.. లోకేశ్ క్షణాల్లో స్పందించడంతో ఒకరికి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం జరుగనుంది. గుంటూరులోని రమేష్ ఆస్పత్రిలో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ బ్రెయిన్ డెడ్‌కు గురి అయ్యారు. దీంతో సుష్మ కుటుంబ సభ్యులు ఆమె



అవయవాలను దానం చేయడానికి నిర్ణయించుకున్నారు. సుష్మ అవయవదానంతో తిరుపతిలో మరొకరికి ప్రాణదానం జరుగనుంది. సుష్మ గుండెను తిరుపతిలోని మరొకరికి అమర్చనున్నారు. గుంటూరు నుంచి తిరుపతికి గుండెను తరలించడానికి సొంత ఖర్చులతో మంత్రి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి 7 గంటలకు గ్రీన్ ఛానెల్ ద్వారా గుండెను గుంటూరు రమేష్ ఆస్పత్రి సిబ్బంది తిరుపతికి తరలించనున్నారు. దీంతో గుండె మార్పిడి విజయవంతం చేయడానికి వైద్యులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. సకాలంలో స్పందించిన మంత్రి నారా లోకేశ్‌కు సుష్మ కుటుంబ సభ్యులు, రమేశ్ హాస్పిటల్స్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజవాది పార్టీ మేధా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

బాపట్ల ( నిజం చెపుతాం)సమాజవాది పార్టీ ,బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు శుభాకాంక్షలతో స్థానిక జిబిసి రోడ్ లోని సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయం దగ్గర (మేధ కాలేజ్ ప్రాంగణం) పాదచారులు ప్రయాణికులు మొదలైన వారికి చల్లని మంచి నీటిని ఉచితంగా సరఫరా చేసే చలి వేంద్రం ఏర్పాటు చేయబడినది .స్థానిక సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ చలివేంద్రం ప్రారంభిస్తూ వేసవి కాలంలో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజవాది పార్టీ బాపట్ల ప్రజల మన్నన పొందటం చాలా హర్షనీయమని పేర్కొన్నారు .కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేద శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజవాది పార్టీ వ్యవస్థాపకులు ఆధునిక భారతదేశంలో అభిమానులచే నేతాజీ అని పిలి పించు కొన బడడిన కీర్తిశేషులు ములాయం సింగ్ యాదవ్ సోషలిస్ట్ ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నాయకత్వ అడుగుజాడలలో పయనిస్తూ సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు మంచినీరు




కూడా డబ్బు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడిన రోజులలో వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తి ని తీర్చడానికి చల్లని మంచి నీటిని ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో పెద్దల సహకారంతో వివిధ సామాజిక కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు తదనంతరం చలివేంద్రం ప్రారంభ సందర్భంగా తొలిరోజు చల్లని మజ్జిగ సుమారుగా 500 మందికి పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ మద్ది బోయిన తాతయ్య పిన్ని బోయిన వెంకటేశ్వర్లు బోయిన సూరిబాబు కాండ్రు శరత్ కుమార్ మొర్ల చిన వెంకటేశ్వరరావు కొమ్మన బోయిన ఫణింద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు


# సీఎం సహాయం నిధి నుండి “ఐదు లక్షలు (ఎల్ ఓ సి) ని అందించిన: ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:27 చిలకలూరిపేట నియోజకవర్గం, రూరల్ మండలం కావూరు గ్రామానికి చెందిన కోమటినేని మురళి కృష్ణ కి ముందస్తు చికిత్స కోసం సీఎం సహాయనిధి నుండి 5 లక్షల రూపాయల %చూాజ% ను మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల గురించి నిరంతరం ఆలోచించే ప్రభుత్వం అని, ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్, తెలుగుదేశం పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ పాల్గొన్నారు.

# వేమవరం గ్రామ ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన వీర్రాఘవమ్మ

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, పెద్దాపురం నియోజకవర్గం, సామర్లకోట మండలం, పీ.వేమవరం గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గా 7వార్డు మెంబర్ మేడిది వీరఘువమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11 మంది గ్రామవార్డు సభ్యులు తమ ఓటుహక్కు వినియోగించుసుకున్నారు. ఈమేరకు ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి మేడపాటి సత్యనారాయణ రెడ్డి ఎన్నిక ధృవ పత్రాన్ని ఆమెకు అందజేశారు. నూతనంగా ఉప సర్పంచ్ గా ఎన్నికైన వీర రాఘవమ్మను, తదితర వార్డు మెంబర్లను పి వేమవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముసిరెడ్డి శ్రీరాములు, రాంబాబు మాట్లాడుతూ మేడిది వీరరఘువమ్మ ప్రభాకర్ పార్టీలో చేరినప్పటి నుండి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప గెలుపుకోసం తన వంతు కృషి చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఉపసర్పంచ్ గెలుపునకు వార్డు



మెంబర్లు అయిన మాగాపు కామేశ్వరరావు, మేడిదికాంతం, ముసిరెడ్డి రాంబాబు, శ్రీపతి కాశీవిశ్వనాథం, మేడది వీర రాఘవమ్మ, అత్తిలి బాల సూర్యనారాయణ, మిగిలిన వార్డ్ మెంబర్లు కూడా తమ మద్దతు తెలిపారు. అనంతరం టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. బిజెపి నాయకులు శ్రీపతి సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై ఈరోజు ఉపసర్పంచ్ గా మేడిది వీరరఘువమ్మ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. కూటమి నాయకులంతా కలిసి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు పర్యవేక్షణలో సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్, ఎస్ఐ మూర్తి, సిబ్బందితో భద్రత ఏర్పాట్లు పట్టిష్టంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేడిది గణేష్, కొండపల్లి రాంబాబు, మేడిది నాగ బాబు, బీజేపీ నాయకులు శ్రీపతి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ శ్రీపతి గోవిందు, శ్రీపతి అప్పారావు, మేడిది తమ్మి రాజు, బుజ్జి , దొర, రాజు తదితర తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి27 నిజం చెప్తా న్యూస్ అనపర్తి మండలం రామవరంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో పెదపూడి మండల వైసీపీ నాయకులు రామేశ్వరం గ్రామ వైస్ ప్రెసిడెంట్ దుళ్ల వీ ం ఎ ం క ట సత్యనారాయణ,వార్డ్ మెంబర్ వానపల్లి శివగంగ,మహాలక్ష్మి టెంపుల్ ఛైర్మన్ కోలా లోవ ప్రసాద్ గార్లకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్,మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి వెంకటేశ్వరరావు.ఈ కార్యక్రమంలో రామేశ్వరం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసంపూర్తి ఇళ్ల నిర్మాణంపై దృష్టిపెట్టండి. ప్రభుత్వ సాయం వివరించి ఇళ్లు పూర్తయ్యేలా చర్యలు చేపట్టండి

**- మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 27 గృహనిర్మాణశాఖ సమీక్షలో అధికారులకు స్పష్టం చేసిన ప్రత్తిపాటి అందరికీ ఇళ్లు పథకంలో పేదల సొంతింటికల సాకారానికి కూటమిప్రభుత్వం చేపట్టిన చర్యల్ని ప్రజలకు వివరించండి: పుల్లారావు2014-19, 2019-24లో నియోజకవర్గవ్యాప్తంగా మంజూరైన ఇళ్లు, మధ్యలో నిలిచిపోయిన వాటిపై అధికార యంత్రాంగం దృష్టిపెట్టాలని, అసంపూర్తి ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, కూటమిప్రభుత్వ సహాయ నిర్ణయాలు వివరించి ఇళ్ల నిర్మాణం జరిగేలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం ఆయన తన నివాసంలో గృహనిర్మాణ అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి పీడీ ఎస్.వేణుగోపాల్, ఈఈ బీ.శివలింగం, మండలాల ఏఈలు కూటమినేతలు హాజరయ్యారు. సమావేశంలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద 2014-19, 2019-24మధ్య వివిధ విభాగాల కింద మంజూరైన ఇళ్లు, అసంపూర్తిగా నిలిచిన, పూర్తైన ఇళ్ల వివరాలు, లబ్ధిదారుల సమాచారంపై మాజీమంత్రి అధికారుల్ని ఆరాతీశారు. 2014-19 మధ్య వివిధదశల్లో 1820 ఇళ్లు నిలిచిపోయాయని, 2019-24 మధ్య దాదాపు 2652 ఇళ్లు ఆగిపోయాయని అధికారులు చెప్పగా, తక్షణమే వాటి పున: నిర్మాణంపై దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. అవసరమైతే లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందించే చేయూత గురించి తెలియచేసి, ఇళ్లు పూర్తయ్యేలా చూడాలన్నారు. 2014-19 మధ్య ఆగిపోయిన ఇళ్లకు రూ.1,61,000, 2019-24 మధ్య నిలిచిపోయిన ఇళ్లకు రూ.1,80,000లు కూటమిప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధమైన విషయం లబ్ధిదారులకు తెలియచేయాలన్నారు. అందులో అదనంగా బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.70వేలు ఇవ్వనున్న విషయం తెలియచేయాలని, ప్రభుత్వ సాయం అందుతుందనే నమ్మకం కలిగితే లబ్ధిదారులు ఇంటి నిర్మాణంపై దృష్టి పెడతారని ప్రత్తిపాటి తెలిపారు.పీఎంఏవై తొలిదశ ఇళ్ల నిర్మాణం, రెండోదశ లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తిచేయండి.. అదేవిధంగా పీఎంఏవై తొలిదశ ఇళ్ల నిర్మాణ సమస్యల్ని కూడా వెంటనే పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారులకు చెప్పారు. రెండోదశ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరుచేయాలని మాజీమంత్రి స్పష్టంచేశారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సులభతరం దిశగా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటోందని, పట్టణప్రాంతాల్లో 100 గజాల్లోపు నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్ నుంచి మినహాయింపు ఇచ్చిందన్నారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా చంద్రబాబు



ప్రభుత్వం గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయించిందని, దీనిపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని పుల్లారావు తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉండేపేద కుటుంబాలకు ఉ చితంగానే ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైందని, అవసరమైతే భవిష్యత్ లో ఇంటినిర్మాణం కూడా చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదా శివరావు, జవ్వాజి మధన్ మోహన్, షేక్ ఖాదర్ భాషా తదితరులున్నారు.

# ముదిరాజు సంఘ జిల్లా అధ్యక్షులకు ఘన సన్మానం



చందుర్తి మార్చి 27(నిజం న్యూస్): నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజు సంఘం అధ్యక్షులు చోక్కల రాము, అలాగే మత్యపారిశ్రామిక సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం, కార్యవర్గ సభ్యులను చందుర్తి మండల కేంద్రంలోని మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తుపాకుల రవి కార్యవర్గ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుచొక్కాల రాము మాట్లాడుతూ ముదిరాజు సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ముదిరాజుల సమస్యలను పరిష్కరించుటలో అందరి సహకారంతో కృషి చేస్తానని మండల అలాగే జిల్లా నాయకులతో కలిసి ముదిరాజులను బిసి ఏ లో చేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని ఈ సందర్భంగా తెలిపారు, మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన నిర్మాణం పూర్తికాక కొంత పని పెండింగ్లో ఉన్నందున భవన నిర్మాణం లో భాగంగా కొన్ని పనులు చేపట్టుటకు తమ వంతు సహాయంగా మండల కేంద్రానికి చెందిన ఎన్నారై మోతే రాములు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించగా ముదిరాజు సంఘ కార్యదర్శి బొజ్జ కనకయ్య పదివేల రూపాయలను భవన నిర్మాణానికి ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సంఘ ఉపాధ్యక్షులు పంబాల దేవరాజు, నరసయ్య,రేగుల పర్శరాములు, మద్రిపల్లి రమేష్, కంకణాల శేఖర్,సర్గు నరేష్, మండల కార్యవర్గ సభ్యులు అంబర్ శేఖర్, పిట్టల బాబు, వెంకటస్వామి, బొజ్జ కనకయ్య, తునికి నరసయ్య, లాల దేవయ్య, పంబాల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శక్తి బృందాల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు

కాకినాడ, మార్చ్ 27 (నిజం ప్రతినిధి) ఇటీవలే కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ చే ప్రారంభించబడిన ఈ శక్తి బృందాలు వారి కార్యాచరణ అమలులో భాగంగా ఈ శిబిరాల నిర్వహణ మహిళా, బాలికల భద్రత ၊ రక్షణే ధ్యేయంగా మొదటి విడతగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలే లక్ష్యంగా నిర్వహించబడుతున్న శిబిరాలు ఈ శిబిరాల ద్వారా ఆపద సమయాల్లో బాలికలు వారి వ్యక్తిగత భద్రత పరిరక్షణలో ఏ విధంగా సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవాలో తెలిపేలా టేక్వాండో శిక్షకుల ద్వారా ప్రయోగాత్మకంగా శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్న శక్తి బృందాలు సాలిపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ రోజు మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి బృందాలు సంయుక్తంగా 7,8,9 వ తరగతి చదివే బాలికలు సుమారు 200 మ%శీ%దికి ఈ ప్రత్యేక శిబిరం ద్వారా శిక్షకులు చేసి చూపిన సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను విద్యార్థినులు ఎంతో ఆసక్తిగా తిలకించి వారు కూడా ఉ త్సాహంగా ఈ టెక్నిక్స్ ను ప్రాక్టీసు చేయడం జరిగింది. శిక్షకులు విద్యార్థినులు అడిగిన ఆసక్తికర విషయాలు వారికి పూర్తిగా వివరించి నేర్చుకున్న ఈ స్వీయ రక్షణ అంశాలు వ్యక్తిగత భద్రత విషయంలో సదా తోడ్పాటు అందిస్తాయని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలకు అనుగుణంగా శక్తి బృందాలు ప్రతి పాఠశాల విద్యార్థినులతో (ముగ్గురు నుండి




నలుగురు వరకు)శక్తి వారియర్స్ బృందాలను ఏర్పాటు చేసారు. 7వ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదివే బాలికలు ఈ బృందాలుగా ఏర్పడి పోలీసు శక్తి బృందాలకు సమన్వయమయ్యి బాలికల రక్షణ- భద్రత విషయంలో అనుక్షణం అందుబాటులో వుండే విధంగా తమ భవిష్యత్తు కార్యాచరణ కొనసాగుతుందని ఈ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసిన మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రరావు తెలియచేసారు. జిల్లాలో ఏర్పాటు కాబడిన నాలుగు శక్తి బృందాల సమాచారం ప్రతి పాఠశాల బాలికకు తెలిసేలా తక్షణ సహాయం వారికి ఈ శక్తి బృందాల ద్వారా సమకూరేలా సమన్వయం చేస్తున్నట్లు సీఐ రామచంద్రరావు తెలియజేశారు. శక్తి బృందాలను ఏర్పాటు చేసి బాలికల భద్రతకు ఉద్దేశించి ఈ శిబిరాల నిర్వహణను ప్రోత్సహిస్తున్న జిల్లా ఎస్పీ ని, శక్తి బృందాల కృషిని పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థినులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెక్వాందో శిక్షకుల బృందం, సాలిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు , ఇతర సిబ్బంది, మహిళా పిఎస్,శక్తి బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

# కురుమ, గొల్ల వేరువేరు కులాలు.. ఒకటి కాదు..

**- ఏనుగుల శ్రీనివాస్ - మండల కురుమ సంఘం అధ్యక్షులు చందుర్తి**

చందుర్తి మార్చ్ 27(నిజం న్యూస్): సాధారణ వాడుక భాషలో కురుమగొల్ల అనే పదం వాడతారు దీనివల్ల కురుమలు, గొల్లలు వేరువేరు కాదని ఒకే కులానికి చెందినవారని చాలామంది భావిస్తుంటారు. కానీ కురుమ కులం వేరు గొల్ల కులం వేరు. కురుమ కులస్తులు బి సి (బి ) కాగా గొల్లలు బి సి (డి ) కేటగిరి కిందకి వస్తారు. అయితే ప్రభుత్వ రికార్డుల్లో బిసి - బి, బి సి - డి లుగా ఉన్నా నిత్య జీవితంలో మాత్రం కురుమ గొల్లలు ఒకరే అనే భావన ఉంది. దీనివల్ల కురుమ కులస్తులకు అన్యాయం జరుగుతుందని, ఈ రెండు కులాలను ఒకే కులంగా భావించడం వల్ల గొల్లలకే ఎక్కువ మేలు జరుగుతుందని కురుమలను పూర్తిగా విస్మరిస్తున్నారని దీనివల్ల కురుమ కులస్తులు సామాజిక, ఆర్థిక , రాజకీయ రంగాల్లో వెనుకబడుతున్నారని గ్రహించిన కురుమ సంఘ నాయకులు, కురుమలు గొల్లలు ఒకటి కాదని రెండు వేరువేరు కులాలని తెలియజెప్పడానికి నడుం బిగించారు.దీనిలో భాగంగా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో మరియు ప్రతి మండల కేంద్రంలో ఆయా మండల తహసిల్దార్ కు గొల్ల కురుమలను వేరువేరుగా చూడాలని వినతిపత్రం అందజేస్తున్నారు.

# పోలవరం నీటితో రాష్ట్రంలో కరవు లేకుండా చేయడమే చంద్రబాబు జీవితాశయం : మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 27- జగన్ అవినీతి, అనాలోచనలకు బలైన ప్రాజెక్ట్ పూర్తికి కూటమిప్రభుత్వం ధృఢ సంకల్పంతో పనిచేస్తోంది : ప్రత్తిపాటి- గత ప్రభుత్వ మోసాలకు బలైన నిర్వాసితుల రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి- కన్నింగ్ ఆలోచనలు, కమీషన్ల కక్కుర్తితో గత పాలకులు పోలవరాన్ని బలిపీఠం ఎక్కించారు : ప్రత్తిపాటి- తెలుగు ప్రజల జీవనాడిని జీవచ్ఛవం చేసిన ఘనుడు జగన్ : మాజీమంత్రి ప్రత్తిపాటి. - ప్రాజెక్ట్ ను కూటమిప్రభుత్వం కృతనిశ్చయంతో పూర్తిచేయడం, జగన్ కు కన్నీళ్లు మిగలడం ఖాయం : పుల్లారావు జగన్ కమీషన్ల కక్కుర్తి, కన్నింగ్ ఆలోచనలకు బలిపీఠమెక్కి పోలవరాన్ని పూర్తిచేయడమే లక్ష్యంగా కూటమిప్రభుత్వం అడుగులేస్తోందని, ప్రాజెక్ట్ ను అనుకున్నవిధంగా పూర్తి చేయాలన్న ధృఢ చిత్తంతో చంద్రబాబు ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 9 నెలల్లో మూడోసారి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ పరిశీలన చేస్తున్నారని, జగన్ మోసానికి బలైన నిర్వాసితులకు అండగా నిలవనున్నారని మాజీమంత్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్నింగ్ ఆలోచనలు, కమీషన్ల కక్కుర్తితో గతపాలకులు పోలవరాన్ని బలిపీఠం ఎక్కించారు.. జగన్ అవినీతి, అనాలోచనలకు బలైన ప్రాజెక్ట్ పూర్తికి కూటమిప్రభుత్వం ధృఢ సంకల్పంతో పనిచేస్తోంది. గత ప్రభుత్వ మోసాలకు బలైన నిర్వాసితుల రక్షణే ప్రజాప్రభుత్వ తొలి ప్రాధాన్యత. కన్నింగ్ ఆలోచనలు, కమీషన్ల కక్కుర్తితో గత పాలకులు పోలవరాన్ని బలిపీఠం ఎక్కించారు. తెలుగు ప్రజల జీవనాడిని జీవచ్ఛవంగా మార్చిన ఘనత జగన్ ది. రివర్స్ టెండరింగ్ డ్రామాలతో పోలవరాన్ని రివర్ లో ముంచేశాడు. అధిక పరిహారం ఆశచూపి నిర్వాసితులను నమ్మించి కొండలు గుట్టల పాలు చేశాడు. వరదలవేళ వారికి సరైన ఆహారం, తాగునీరు కూడా అందించలేదు. వైసీపీప్రభుత్వ వంచనతో విసిగిపోయిన ప్రాజెక్ట్ నిర్వాసితులు ఒకానొకదశలో తమఊళ్లను తెలంగాణ ప్రభుత్వంలో కలపాలని మొరపెట్టుకునే పరిస్థితికి వచ్చారు. స్వార్థ ప్రయోజనాలతో పొరుగురాష్ట్రంతో లాలూచీపడి ప్రాజెక్ట్ ఎత్తుతగ్గించింది గత ప్రభుత్వం కాదా? కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి వెళ్లడం ద్వారా పోలవరం నిర్మాణాన్ని, రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను, ప్రజల నీటి అవసరాలను జగన్ ప్రశ్నార్థకంగా మార్చలేదా? జగన్ 5 ఏళ్లలో 5 శాతం పనులు చేయలేదు..జగన్ సర్కార్ నిర్లక్ష్యం, 2020వరదలు ప్రాజెక్ట్ నిర్మాణంపై నీలినీడలు కమ్ముకునేలా చేశాయి. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్, గైడ్ బండ్ దెబ్బతిన్నా కూడా జగన్ ప్రాజెక్ట్ పరిశీలించి నష్టనివారణ చర్యలపై ఆలోచన చేయలేదు. టీడీపీ



హాయాంలో 72శాతం పూర్తైన ప్రాజెక్ట్ పనుల్లో, జగన్ 5 ఏళ్లలో5 శాతం పనులు కూడా చేయలేదంటే ఎంత నిర్లక్ష్యమో ఆలోచించండి. ఆఖరికి నీళ్లు వదిలితే రైతులు చంద్రబాబు పేరు చెప్పుకుంటారన్న అక్కసుతో పట్టిసీమ మోటార్లు కూడా ప్రారంభించని సంకుచిత స్వభావి జగన్. వైసీపీనేతలు ప్రాజెక్ట్ కాలువగట్లను తవ్వేసి మట్టిని అమ్ముకుంటున్నా ముఖ్యమంత్రిగా జగన్ స్పందించలేదు. రాష్ట్రాన్నే తవ్వేసుకున్నా పర్లేదన్నట్లుగా వ్యవహరించాడు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఏటూరునాగారం(ములుగు) మార్చి27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేరడానికి కళాశాల రూపొందించిన 2025-26 సంవత్సరానికి అడ్మిషన్ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఆవిష్కరించారు. కళాశాలలో అడ్మిషన్లు పెంచడానికి మరియు కళాశాల అందిస్తున్న సౌకర్యాలను, గత సంవత్సరము కళాశాల విద్యార్థులు వివిధ ఉన్నత విద్య పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలతో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. .ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య, న్యాకు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత, కళాశాల అడ్మిషన్ కై దోస్త్ కన్వీనర్ డాక్టర్ జె శంకర్ మరియు దోస్త్ కమిటీ సభ్యురాలు అధ్యాపకురాలు బి శిరీష పాల్గొన్నారు. కళాశాల అడ్మిషన్లు పెంచడానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఎమ్మెల్యే మురళీ నాయక్‌కు మంత్రిపదవి రావాలి...

**- 101 కొబ్బరికాయలకొట్టి ముత్యాలమ్మగుడిలో పూజలు శంతన్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, మార్చి 27,( నిజం న్యూస్)మానుకోట ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ కు మంత్రిపదవి రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు ఆకాంక్షించారు. స్థానిక ముత్యాలమ్మ గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే మురళీ నాయక్ కు చోటు కల్పించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశాడు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూలేని విధంగా అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి జనహృదయాలు గెలుచుకున్న గొప్పనాయకుడు మురళీ




నాయక్ అని అన్నాడు. ఇలాంటి యువ నాయకునికి మంత్రిపదవి ఇస్తే మానుకోట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నాడు. మానుకోటలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై గత సంవత్సర కాలంగా అలుపెరుగని యుద్ధం చేస్తున్నాడని అన్నాడు. మురళీ నాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈ ప్రాంతం విద్యా, వైద్య, వ్యాపార, పర్యాటక కేంద్ర హబ్ గా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నాడు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మానుకోటకు మరిన్ని నిధులు రావాలన్నా, ఈప్రాంత బడుగు బలహీనవర్గాల్లో పురోగతి ఉండాలన్నా మురళీ నాయక్ కు మంత్రిపదవి రావాల్సిందే అని అన్నాడు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ తనప్రజల సంతోషం కోసం పాటుపడుతున్న గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే మురళి నాయక్ అని అన్నాడు. మానుకోట నడిబొడ్డున కొలువైవున్న ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో మానుకోటకు మంత్రిపదవి వరిస్తుందనే నమ్మకం మకుందని విశ్వాసం వ్యక్తంచేశాడు. ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్, సోమారపు వీరస్వామి, సిరిపురం వీరు, బంజెర వెంకట్ రెడ్డి, గోనె శ్యామ్, నరేష్ రెడ్డి, కోలా సత్యం, కొండి సాయికిరణ్ నేత, ఆల్వాల లాలయ్య, మల్లేష్, గుంజె హన్మంతు, గుగులోత్ చెక్రు, నారాయణ్ సింగ్ తో పాటు ఎమ్మెల్యే మురళీ నాయక్ అభిమానులు, ఫాలోవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతాము.

**- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 27,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 40 లక్షల లంబాడీలు ఉన్నారు .తెలంగాణలో ఈరోజు కాంగ్రెస్కు అధికారం వచ్చిందంటే లంబాడీల ఓటు బ్యాంకుతోనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకోవాలని అన్నారు .కాంగ్రెస్ వచ్చినాక లంబాడీలకు పదవుల లో సముచిత స్థానం కల్పించలేదు .ఈరోజు ప్రభుత్వం ఉందంటే లంబాడీల ఓట్లతో అని గుర్తించుకోవాలి. ముఖ్యంగా మహబూబాబాద్ డోర్నకల్ రాష్ట్రంలోని అత్యధిక లంబాడ జనాభా కలిగి ఉన్న ప్రాంతమని తెలుసుకోవాలి ఈ ప్రాంతానికి గతంలో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో సత్యవతి కి గిరిజన మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు గా ఇచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం లో రెడ్యానాయక్ కి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఇచ్చారు. ఎంపీ బలరాం నాయక్ కి కేంద్ర సామాజిక న్యాయశాఖ ఇచ్చారు .ఈ ప్రాంతంలో లంబాడీలు ఎక్కువగా ఉన్న ప్రాంతం గా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఈ రెండు నియోజకవర్గాలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరం అని ముందు జరగబోయే మంత్రి పదవి విస్తరణలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ను లేదా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు ఇద్దరిలో ఎవరో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని మహబూబాబాద్ ఈ ప్రాంతానికి మంత్రి పదవి ఇవ్వని సమక్షంలో దశలవారీగా ఆందోళనకు పోరాటానికి సిద్ధము అవుతారని లంబాడీల బిడ్డలు కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తామని కిషన్ నాయక్ అన్నారు.

# చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి?

**- అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా?కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

మహబూబా బాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 27,( నిజం న్యూస్)2025- 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ మరిపెడ మండల కమిటీ విస్తృతస్థాయి సమావేశం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో బాణాల ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూరాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30% కూడా ఖర్చు చేయలేదన్నారు 2023- 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. కాగితాల్లో అంకెలుపెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయని నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలని చట్టంనిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు .దళితుల యొక్క ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదని విమర్శించారు. మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందని ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో రాష్ట్ర ప్రభుత్వం దళిత సమాజానికి సమాధానం చెప్పాలన్నారు.రాష్ట్రంలో దళితులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు .ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి నేటి వరకు పెండింగ్లో ఉండటం విచారకరమన్నారు. గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు. దాడులకు గురవుతున్న వారికి నష్టపరిహారం తక్షణ సహాయం



అందించడం లేదన్నారు.పునరావాసం కల్పించడం లేదని చెప్పారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపర్ కమిటీ సమావేశం జరగట్లేదన్నారు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు సబ్ ప్లాన్ నిధులలో జవాబు ద్వారా తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5 నుండి 30 వరకు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన జాతర్ల సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సామాజిక ఉద్యమకారులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి యువకులు మేధావులు పాల్గొనాలని కోరారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న, సీనియర్ నాయకులు పాల్వాయి దుర్గయ్య, గౌరవ అధ్యక్షులు మల్లెపంగు విజయ్ ,మండల నాయకులు వడ్లకొండ గంగరాజు, జినక అరుణ అశోక్, గంగుల వెంకటేష్, పత్తిపాటి వినయ్, చింత వెంకటేష్, నందిపాటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాలలో మెనూ ప్రకారం, నాణ్యమైన ఆహారం అందించాలి



**- మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి.27, (నిజం న్యూస్)వసతి గృహాలలో మెనూ ప్రకారం తాజా, నాణ్యమైన ఆహారం తో అందించడం తో పాటు, పదవ తరగతి లో 100 % ఉత్తీర్ణత సాధించాలని మండల ప్రత్యేక అధికారి %ు% జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు,మరియన్న అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం గురువారం నెల్లికుదురు మండలంలో వున్న అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు.తాజా కూరగాయలు, మంచి ఆహార పదార్థాలు ఇవ్వాలని అన్నారు. వసతి గృహాలలో పెరటి తోటల కూరగాయల పెంపకం (కిచెన్ గార్డెనింగ్) చేపట్టాలని కోరారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, 100% ఉత్తీర్ణత సాధించే విధంగా సకల చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్శన లో స్థానిక తహసీల్దార్ కె.రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైస్తవులపై దాడులను ప్రభుత్వం అరికట్టాలి

**- తొర్రూరు డివిజన్ పాస్టర్ల ఆవేదన**

తొర్రూరు మార్చ్ 27(నిజం చెప్పుతాం) దేశం, రాష్ట్రములో దిన దినము క్రైస్తవ సంఘాలు, దైవ సేవకులైన పాస్టర్లపై జరుగుతున్న దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని తొర్రూరు డివిజన్ మరియు తోరూర్ పాస్టర్లు ప్రభుత్వాలకు వినయపూర్వకముగా తెలియజేస్తున్నారు. గురువారం తోరూరు పట్టణ కేంద్రంలోని బిలీవర్స్ చర్చ్ లో ప్రార్థన ముగించుకున్న తర్వాత క్రైస్తవ పాస్టర్ లందరూ కలిసి పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సంతాపం మరియు శాంతియుత నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు రెవరెండ్ నిరీక్షణ రావు ,పాస్టర్ బి, కృష్ణమోహన్, పాస్టర్ జాన్సన్, పాస్టర్ అబ్రహం ,నెల్లికుదురు మండల పాస్టర్ రాజేందర్ ప్రసాద్ లు మాట్లాడుతూ హైదరాబాద్ కి చెందిన దైవ సేవకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల రెండు తెలుగు రాష్ట్రాలు కాకుండా ఇతర దేశాలకు క్రీస్తు సువార్తను మోసకపోయే దైవజనుడని అన్నారు. అంతేకాకుండా అనాధ పిల్లలకు ఆశ్రయమిచ్చి, పోషించే వాడని, దిక్కులేని వారికి ,అండ ఆదరణ లేని వారికి ప్రవీణ్ పగడాల వారికి అండగా నిలిచి వారిని కాపాడే మంచి మనసున్న దైవజనుడు ప్రవీణ్ పగడాలని అలాంటి దైవజనుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోనిరాజమహేంద్రవరం లో అనుమాన స్థితిలో మృతి చెంది ఉన్నాడని చెప్పిన సంఘటన మా హృదయాలను కలిసి వేసిందన్నారు. వార్తాపత్రికలలో చానల్లో ఆయన హత్య చేయబడ్డాడని చెప్తున్న సందర్భంగా ప్రవీణ్ పగడాలను హత్య చేసి ఉంటారని వారు తెలిపారు. నిజాన్నిదారణ కమిటీ వేసి దర్యాప్తు చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు.క్రైస్తవ లోకానికి ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని వారు వేడుకున్నారు. అది ప్రమాదము కాదని హత్య చేసి ఉంటారనిఅనుమానాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వెంటనే స్పందించి దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ప్రజాస్వామ్యంలో అందరం అన్నదమ్ములుగా




కలిసిమెలిసి ఉంటున్నామని ఇలాంటి సంఘటన వల్ల క్రైస్తవులు భయాందోళనలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శాంతియుత నిరసనలో తొరూరు అన్ని డినామినేషన్ పాస్టర్లు, డివిజన్లో ఉన్న అన్ని మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

# వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ వ్యక్తి మరణిస్తే భార్యకు లేదా భర్తకు వెంటనే పెన్షన్ మంజూరు

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) మార్చి27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కుటుంబంలోని భార్య లేదా భర్త ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వ్యక్తి మృతి చెందిన పక్షంలో భర్త చనిపోతే భార్యకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను, భార్య చనిపోతే భర్త 57 సంవత్సరాలు దాటినట్లయితే వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జీవో ఎమ్మెస్ నెంబర్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. నూతన




పెన్షన్ పొందాలంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి స్పౌజ్ ఆధార కార్డ్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని మరణ ధృవీకరణ పత్రముహా అందచేయాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ వ్యక్తి మరణించిన పక్షంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. పెన్షన్ దారుల వివరాలను నమోదు చేయాలి గ్రామాలలో పలు రకాల పెన్షన్లను పొందుతున్న లబ్ధిదారుల వివరాలను, మృతి చెందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ గ్రామపంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని యొక్క భార్య లేదా భర్త వివరాలను మండల స్థాయిలో ఎంపీడీఓ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, పంచాయితీ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్ లో నమోదు చేసిన వివరాలను ఎంపీడీఓ పరిశీలించి ధృవీకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు...

**- సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి.**

ఏటూరునాగారం(ములుగు)మార్చి27 నిజం చెపుతాం న్యూస్ ములుగు. జిల్లా బ్యూరో:సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫింఛన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉ ంటుందని ఆయన అధికారులకు తెలిపారు.మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశం లో ఆర్ డబ్లు ఎస్ ఎస్.సి. మల్లేశం, డి ఎం సివిల్ సప్లయి రాం పతి, అడిషనల్ డి ఆర్ డి ఓ బాలస్వామి, డి ఈ ఓ పాణిని, డి డి పోచం, డి డబ్ల్యు ఓ శిరీష, ఆర్ ఎం ఓ లు డా. నరేష్, డా. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మాం గారి నాటక ప్రదర్శన

**- పోతులూరి వీరబ్రహ్మాం నాటక బృందం ఏదుల**




ఏదుల మండలం రిపోర్టర్ మార్చి 27 (నిజం చెపుతాం)ఏదుల గ్రామ ప్రజలకు మరియు మండల ప్రజలందరికీ ఉగాది పండుగ శుభ సందర్భంగా శ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి నాటకం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయము దగ్గర వేయడం జరుగుతున్నది మొదటి రోజు శుక్రవారం మరియు రెండవ రోజు శనివారం మరియు మూడవ రోజు ఆదివారము ఈ ప్రకారం గా శ్రీశ్రీ మద్వి విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాటకం వేయడం జరుగుతున్నది కావున భక్తాదులందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి నాటక బృందం వారు ఏదుల. ఈ కార్యక్రమానికి తనవంతు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న ఏదుల మండలం రిపోర్టర్ రాగిరి కేశవులు. హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న ఏదుల గ్రామ ప్రజలు

## జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల తనిఖీ



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 27 (నిజం చెపుతాం)జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు.అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న రెండు లెక్చర్ హాల్స్ ని నెల రోజుల్లోపు పూర్తి చేసి అప్పగించాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా హాస్టల్ భవనాలను సందర్శించిన కలెక్టర్ నెలన్నర లోపు పూర్తి చేసి విద్యార్థులకు వసతి కల్పించేందుకు అప్పగించాలని ఆదేశించారు. ఇక అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ మొత్తం ఆగస్టు లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, ఎన్ సి డి డాక్టర్ రామచంద్ర, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**

**- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**

**- స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**

**- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**

**- సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27,(నిజం న్యూస్)సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ , అదనపు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫింఛన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి



సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉ ంటుందని ఆయన అధికారులకు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సదరం పెన్షన్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిద్ధం, తదితర అంశాలపై సంబధిత అధికారులతో కలిసి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ కృష్ణవేణి, డిఈఓ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, ఏపిడి జయశ్రీ, నలిని సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన నిరంజన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 27 (నిజం చెపుతాం)ఆహార ఉత్పత్తిలో భారత దేశం భవిష్యత్తులో అగ్రభాగాన నిలుస్తుంది.వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది.వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల(పెద్దగూడెం,వనపర్తి)ను మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వసతుల విషయములో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చి రాబోవు కాలంలో మళ్ళీ కె.సి.ఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నేను వ్యవసాయ పక్షపాతినని వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అందుకోసం 20ఎకరాల స్థలం కేటాయించి అన్ని వసతులతో అద్భుతమైన కళాశాల



నిర్మించాలని కృషి చేశామని కానీ దురదృష్టం ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు.కె.సి.ఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేషమైన మార్పులు తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందని అన్నారు.విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.శరణ్య అనే విద్యార్థి మాట్లాడుతూ మీ కృషివల్ల మేము ఇక్కడ



చదువుకుంటున్నామని లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్,విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్,చిట్యాల.రాము,బాగ్యరాజ్,శివ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా రావుల చంద్రశేఖర్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 27 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో ఆటో య్ ు వా ని య్ ు న్ కార్మికుడు మహ్మద్ ఆఫీస్ తన కొడుకు మహ్మద్ సోయాక్ ఎనిమిది సంవత్సరాలు బాబుకు రెండు కాళ్లు నరాల బలహీనత వల్ల రెండు కాళ్లు నడవడం లేదు అట్టీ వైద్య సహాయం కోసం మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గౌరవ శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పెద్ద మనసుతో వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు,ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ ఉంగుళం తిరుమల్ గులాం ఖాదర్ ఖాన్, టిఆర్ఎస్ నాయకులు జనుంపల్లి బిచుపల్లి యాదవ్,గౌస్. గంధం పరంజ్యోతి, మహమ్మద్ వహీద్, మహమ్మద్ ఖాదర్, తోట శ్రీనివాసులు, పూడూరు మోహన్, ఆంజనేయులు, ఆటో యూనియన్ అధ్యక్షుడు తాతారాం తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 27 (నిజం చెపుతాం) గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఐకేపీ, పీఏసీఎస్, మిల్లుల యజమానులు, రవాణా సంస్థలతో ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు షెడ్, కూర్చోడానికి కుర్చీలు, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏదైనా సెంటర్లో మౌలిక సదుపాయాలు లేనిపక్షంలో కమిషన్ నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు.ధాన్యం సేకరణలో పారదర్శకత పాటించాలని, రైతులందరికీ మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిల్లులకు ధాన్యం తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని, రవాణా సంస్థలు సకాలంలో లారీలను అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. ఏ గ్రేడ్ వరికి రూ. 2320 , సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 లు బొనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ద్వారా కెయింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్ల సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా కనీసం 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్న రకం ధాన్యం గుర్తించేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా శిక్షణ ఇప్పించాలని సూచించారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున తేమ శాతం 14 త్వరగా వచ్చేస్తుందని వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని నిర్దేశించిన గోదాములు లేదా మిల్లు కు తరలించాలని సూచించారు. వచ్చిన ధాన్యాన్ని దింపుకొని వెంటనే ట్రక్ షీట్ పంపించాలని, ట్రక్ షీట్ ఆధారంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేరకు టార్పాలిన్ లు, గన్ని బ్యాగులు, తేమ మిషన్లు, ధాన్యం తుర్పారబెట్టే యంత్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఏప్రిల్ , 1 నుండి జిల్లాలో కొన్ని చోట్ల వరి కోతలు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని అందువల్ల ఆ లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. వరి కోతల యంత్రాలు 19-20 మధ్యలో ఆర్.పి.యం ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్, కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఐకేపీ, పీఏసీఎస్ సభ్యులు, మిల్లుల యజమానులు మరియు రవాణా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థన పై స్పందించిన ప్రభుత్వం



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Municipal Administration & Urban Development Department – Property Tax – One Time Settlement (OTS) to clear off arrears in Property Tax – Waiver of 90% arrear interest on Property Tax till the Financial Year 2024-25 in all Urban Local Bodies in the State – Orders – Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (MA) DEPARTMENT

G.O.Rt.No.154. Dated: 25.03.2025
Read:-
G.O.Rt.No.109, MA & UD (MA) Department. Dated 07.03.2025
<<>><<>>

ORDER:-

In the G.O read above, the Government have issued orders for waiver of 90% accumulated arrear interest on Property Tax, provided the Tax Payer clears the principle amount of Property Tax dues till the Financial Year 2024-25 together with 10% of interest on accumulated arrears at one go in respect of all Properties under "One Time Settlement (OTS)" Scheme in Greater Hyderabad Municipal Corporation (GHMC). It was also ordered therein that in respect of the tax payers, who paid their entire property tax dues including interest / penalties upto March, 2025 during the current Financial Year prior to coming into force of this scheme, 90% of such interest/penalties on arrears shall be adjusted against the future payments.

2. However, the Government have received several requests for extension of the OTS scheme to other Urban Local Bodies (ULBs) in the State on par with Greater Hyderabad Municipal Corporation (GHMC).

3. Government have reviewed the matter further and decided to extend the OTS facility in all Urban Local Bodies (ULBs) in the State. Accordingly, hereby order for extension of "One Time Settlement (OTS)" Scheme to all ULBs in the State for the Financial Year 2024-25, on par with GHMC. The tax payers, who paid their entire property tax dues including interest / penalties up to March, 2025 during the current Financial Year prior to coming into force of this scheme, 90% of such interest/penalties on arrears shall be adjusted against the future payments.

4. The Commissioner & Director of Municipal Administration, Telangana shall take necessary further action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

M. DANA KISHORE
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner& Director of Municipal Administration, Telangana, Hyderabad.
Copy to:-
The Special Secretary to Hon'ble Chief Minister
The OSD to Principal Secretary to Government, MA & UD Department.
All Sections of MA & UD Department.
Sf/Sc.

//FORWARDED BY ORDER//
SECTION OFFICER



## - టాక్స్ చెల్లింపుల్లో ఓటిఎస్ కు గ్రీన్ సిగ్నల్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 27 (నిజం చెపుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన రాష్ట్ర ప్రజలు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు ప్రసంగిస్తూ తెలంగాణకు సంబంధించిన ఆస్తిపన్ను పై ప్రసంగించారు ప్రజలకు భారం కలగకుండా బకాయి ఉన్న ఆస్తి పన్నును రాయితీ ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మున్సిపాలిటీ ఆస్తి పన్నుపై 2024 -25 ఆర్థిక సంవత్సరం వన్ టైం సెటిల్మెంట్ పన్ను వడ్డీ బకాయిలో 90 శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం జరిగింది ఇంటి యొక్క అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ యొక్క ఆస్తి పన్ను చివరి తేదీ మార్చ్ 31 వ తారీకు వరకు ఉంటుందని తెలిపారు.ఆస్తి పన్ను పై వడ్డీ బకాయిలు 90 శాతం రాయితీ కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి వనపర్తి నియోజకవర్గం తరఫునుంచి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 27 (నిజం చెపుతాం)గురువారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు కావాల్సిన వసతులపై కలెక్టర్ ఆరా తీశారు.ఆస్పత్రికి వచ్చే బాలింతలు, తల్లులు పిల్లలకి ఫీడింగ్ ఇవ్వడానికి ఒక ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రారంభించిన కంటి శస్త్ర చికిత్స విభాగంలో సేవలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్ సి డి క్లినిక్ ను, అదేవిధంగా, మైత్రి ట్రాన్స్( ట్రాన్స్ జెండర్) క్లినిక్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా ఖాళీ ప్రదేశాల్లో కొన్ని మొక్కలు నాటించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిటీ స్కాన్ ఏర్పాటు కోసం సిద్ధం చేస్తున్న గదిని పరిశీలించి టీజీ ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ విభాగం డిఈకి పలు సూచనలు చేశారు. అనంతరం, డయాలసిస్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రోగులకు ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

# మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్ పై కలెక్టర్ కు ఫిర్యాదు



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి27 ( నిజం చెపుతాం)నారాయణపేట పురపాలక సంఘం మేనేజర్ మల్లికార్జున్ పన్నుల వసూలు పేరుతో వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తూ అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ తాజా మాజీ కౌన్సిలర్ భర్త సి.హన్మంతు రావు గురువారం ఫిర్యాదు చేశారు. కలెక్టర్ రేట్ ఏవో జయసుధకు వినతి పత్రం అందజేశారు.అధికారులు పన్నుల వసూలు పేరుతో ప్రజలను వ్యాపారులను వేధించడం సరికాదనీ పేర్కొన్నారు.ఆస్తి పన్ను కడతావా లేదా అంటు తమ బట్టల దుకాణంలో మేనేజర్ మల్లికార్జున్ నానా హంగామా సృష్టించారని షాపులో మికు ఏమీ కావాలో బట్టలు తీసుకోండి అంటు మున్సిపల్ సిబ్బందిని పురమాయించాడని షాపు మాజీ కౌన్సిలర్ ది అని చెప్పినప్పటికీ కౌన్సిలర్ అయితే నాకేంటి ఏమి చేయాలో నాకు తెలుసు అంటూ వీరంగం చేస్తూ తన తమ్ముడి సెల్ ఫోన్ వేయి రూపాయలు లాక్కొని పోయాడని హనుమంతు రావు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇలాంటి అధికారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వం వత్తిడితో మున్సిపల్ అధికారులు వ్యాపారులు,ప్రజలతో పన్నులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారనీ అన్నారు.పన్ను వసూలుకు బిజెపి వ్యతిరేకం కాదని అన్నారు.కానీ అధికారుల తీరే సరిగ్గా లేదని అన్నారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ట్యాక్స్ చెల్లించ డం లేదని దుకాణాలను సీజ్ చేయడం సమంజసం కాదని మండిపడ్డారు.అధికారులుప్రజలను,వ్యాపారులను వేదిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

# పల్లె ప్రగతి బిజెపితోనే సాధ్యం



ఉరుకొండ మండల్ మార్చ్ 27 నిజం చెపుతాం ఈరోజు ఊరుకొండ మండలం మాదారం గ్రామంలోని 4వ వార్డులోని సిసి రోడ్లు పని ప్రారంభించిన మాజీ వార్డు సభ్యులు బొల్గం నరేందర్ గౌడ్ మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణమ్మ కృషితో మాధారం గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర నిధులు కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం చేసిన మాధారం గ్రామస్తులు..రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ తోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోని సుస్థిరమైన పాలనతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రంగాల్లో ఉన్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమకూర్చే విధంగా నరేంద్ర మోడీ పాలన ఉంటుంది అని నరేందర్ గౌడ్ అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పెద్దలు మహిళలు పాల్గొని హర్ష వ్యక్తం చేస్తూ %వీూ% డికె అరుణమ్మా ధన్యవాదములు తెలియజేశారు

# కాంగ్రెస్ పార్టీ చేసిన పని ని ఖండిస్తున్నా

## - ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగాం జిల్లా మర్చి 27 ( నిజం చెప్తాం):ఓ పక్క కీలకమైన అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో, నియమ నిబంధనలకు విరుద్ధంగా, స్థానిక శాసన సభ్యులకు సమాచారం లేకుండా, అసెంబ్లీ సమావేశాలు వదిలి పెట్టి రాష్ట్ర మంత్రులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ 3 నీ ప్రారంభించడాన్నీ తీవ్రంగా ఖండిస్తూ అసెంబ్లీ స్పీకర్ కి బి ర్ యస్ పార్టీ ఏం ల్ ఏ లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారుఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఫేజ్ 3 ద్వారా జనగామ నియోజకవర్గ పరిధిలో 40 % మేర నీరు పారెటి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి తనకు తెలవకుండా నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండించారు.

# ప్రేమనగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: మార్చ్ 27( నిజం చెబుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి ప్రేమనగర్ లో పర్యటించి స్థానికంగా డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ పడైపోవడంతో, వెంటనే సంబంధిత అధికారులు సిబ్బందితో మాట్లాడి వీలైనంత త్వరగా నూతన మ్యాన్ హోల్స్ డెక్కన్ లని ఏర్పాటు చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ చారి,మమత,భూలక్ష్మి,శోభ మౌనిక,%జూ%.శోభ,నశ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుని అకాల మరణం తీరని లోటు



జనగాం జిల్లా మార్చి 27( నిజాం చెపుతం): జనగాం జిల్లాలోని లింగాలఘానపురం మండలంలో మాణిక్యపురం గ్రామానికి చెందిన వడగం భాస్కర్ (45)అనే యువకుడు బతుకు దెరువు కొరకు హైదరాబాద్ లోని జగదీరగుట్ట లోని అసంఘాటీత కర్మాగారం లో పనిచేస్తూ పైప్ లు లిఫ్ట్ చేసే క్రమమంలో లిఫ్టింగ్ చేసే చేసే మిషన్ జంప్ ఇవ్వడం మూలంగా ఎగిరి కిందపడి అక్కడికక్కడే మరణించాడు విషయం తెలుసుకున్న తోటి %ంంఎ% 1994-95 బ్యాచ్ జడ్ పి స్ స్ కళ్లెం మిత్రులు అందరు వారి కుటుంబాన్ని కలసి వారిని ఓదార్చి 10000/- ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మబ్బు మల్లేశం, జహంగీరచారి,సురేష్, పప్పుల రమేష్ నర్సింహా చారి,రాజు కె శ్రీనివాస్,టి శ్రీధర్, ఎమ్ భాస్కర్,నాథ బ్రహ్మం పాల్గొన్నారు

# గోల్కొండ లో బిజెపి పార్టీ పరిచయ వేదిక...





గండిపేట్, మార్చి 27 (నిజం చెపుతాం): రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపొంది తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని చేపడుతామని ఆ పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమా మహేందర్ అన్నారు. గోల్కొండ డివిజన్లో బిజెపి పార్టీ కార్యకర్తల పరిచయ వేదికను ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గంపల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు బీజేపీ పార్టీ కైవసం చేసుకున్నదని గుర్తు చేశారు. రానున్న కాలంలో ఏ ఎన్నికైన గెలిచేది బిజెపి పార్టీ అభ్యర్థులేనని పేర్కొన్నారు. అనంతరం గోల్కొండ డివిజన్ అధ్యక్షుడు గంపల సతీష్ మాట్లాడుతూ వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. దేశం లో బిజెపి హవా నడుస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అమర్ సింగ్, ఇంద్రసేనారెడ్డి, ఉదయ్ కుమార్, వినేష్ సింగ్, నరసింహారెడ్డి, పూర్ణచంద్రరావు, నాగేందర్ ప్రకాష్ రెడ్డి, డి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కేశంపేట మార్చి 27 (నిజం చెపుతాం) కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామం మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో ఈ రోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్ళి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశి, ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, నాగిళ్ల వెంకటేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యం ఎందుకు

## - డాక్టర్లకు జిల్లాకలెక్టర్ హెచ్చరిక



నిర్మల్ కలెక్టరేట్ మార్చి 27(నిజం చెబుతాం ప్రతినిధి )ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ డాక్టర్లను హెచ్చరించారు గురువారం రోజున నిర్మల్ గ్రామీణ మండలం ముజ్గీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని రోగుల యోగక్షేమం కోసం పడకగదులను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె డాక్టర్లకు సూచించారు అనంతరం స్టోర్ రూమును పరిశీలించారు సామానుగదిని ఇష్టం వచ్చిన రీతిలో ఉంచకూడదని తగు పద్ధతిలో సామాను నిలువ చేసుకోవాలని అన్నారు కలెక్టర్ వచ్చే సమయానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి సిబ్బంది లేనందున ఆమె అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ రోగుల యోగక్షేమమే మన కనీస ధర్మమని వాళ్ల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు మందులు సరఫరా చేసుకోవాలని ఆమె సిబ్బందికి సూచించారు కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి రాజేందర్ జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ తాసిల్దార్ సంతోష్ ఎంపీడీవో గజేందర్ తదితరులున్నారు

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో నారాయణ్ రావు పటేల్




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 27 (నిజం చెప్పుతాం) భైంసా మండలం లోని మాటేగం గ్రామం లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీ నారాయణ్ రావు పటేల్ .మాట్లాడుతూ రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ నాశనం చెయ్యాలి అనుకుంటుంది కానీ కాంగ్రెస్ పార్టీ ఉన్నని రోజులు రాజ్యాంగాన్ని మార్చెటోడు ఇంకా పుట్టలేదు పుట్టబోడు అని మాట్లాడేరు దేశం లో అప్పుల పలు చేసిన బీజేపీ రాష్ట్రాన్ని అప్పుల పలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ కాయున మన రేవంత్ రెడీ మన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు కావున మన అబివృద్ధి ప్రజలకు తెలియజేయాలి రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పలు చేసింది కాక రైస్ మిల్లు పేరిట ఎన్నో కోట్లు కేవలం మన నియోజకవర్గం లో ఎన్నో కోట్లు అవినీతి ఉంటే రాష్ట్ర వెప్తంగా ఎంత ఉ ంటది .అని మాట్లాడేరు రైతు బంధు రైతు రుణమాఫీ ఉద్యోగాలు మరియు ఫ్రీ బస్ గ్యాస్ సిలిండర్ 50 వెలకి పైగా ఉద్యోగాలు కావున ప్రతి ఒక్కరూ మన అబివృద్ధి నీ ప్రజల దృష్టికి తీసుకెళ్తూ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ ప్రజలో ఇంటి ఇంటికి వెళ్ళాలి అని కార్యకర్తలు మాట్లాడేరుఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా రామ్ భూపాల్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ముధోల్ తాలూకా ఇంచార్జి మరియు అర్జుమాన్ అలి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మరియు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడీ తానుర్ మండలం ఇన్చార్జి మన ముధోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ ఎక్స్ జడ్పీటీసీ సూర్యం రెడ్డి భైంసా మండలం అధ్యక్షులు రామచంద్ర రెడ్డి శంకర్ చేంద్రే ముత్యం రెడ్డి గజనంద్ పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు ,

# బోథ్ నుండి అడెల్లి రోడ్డు కొరకు అసెంబ్లీలో ప్రస్తావించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## - ఇచ్చొడలో షాదిఖాన మంజూరు చేయాలి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 27 నిజం చెప్పుతాంఅసెంబ్లీలో జరిగిన క్వశ్చన్ హావర్ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ - బోథ్ - అడెల్లి రోడ్డు కొరకు గత ప్రభుత్వం 18 కోట్లు మంజూరు చేసిందని ఇంకా 4 కోట్ల రూపాయలు అవసరం ఉ న్నాయని ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఇచ్చొడలో షాదీఖాన నిర్మాణం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ప్రభుత్వం రంజాన్ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణమే షాదీఖాన మంజూరు చేయాలని కోరడం జరిగింది.

# అర్హులైన దివ్యాంగులకు ప్రత్యేక యు డి ఐ డి కార్డులు

## - ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి
## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ కలెక్టరేట్ మార్చి 27 (నిజం చెబుతాం ప్రతినిధి అరులైన ప్రతి దివ్యాంగులకు యుడిఐ డి కార్డుల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారుజిల్లాలో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల (యూడిఐడి కార్డుల) పంపిణీ కోసం అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్ కుమార్ తో కలిసి జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో యుడిఐడి కార్డులు, ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటు, ప్రమాద బీమా మంజూరు, ఏకరూప దుస్తుల తయారీ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులను జారీ చేసేందుకై అర్హుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. యుడిఐడి కార్డులను పొందేందుకై దివ్యాంగులకు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను పంపిణీ చేసేందుకై, ఎస్ హెచ్ జి సభ్యులచే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, మహిళా శక్తి బజార్ లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. మహిళా శక్తి బజార్లలో ఆయా జిల్లాలలో స్థానికంగా తయారయ్యే లభ్యమయ్యే వస్తువులను, మహిళా సంఘాలచే తయారు చేయబడిన వస్తువులను ఒక చోటికి చేర్చి విక్రయించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యులకు సంబంధించిన భీమా డబ్బులను మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, యుడిఐడి కార్డుల మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నమోదు చేసుకున్న దివ్యాంగులకు సమాచారం అందించి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో యుడిఐడి కార్డుల నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. యూడిఐడి కార్డుల ప్రక్రియపై సందేహాలను తొలగించేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసేందుకై అనువైన స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే ఇందిరా మహిళా బజార్ ఏర్పాటుకు సంబంధించి స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఇందిరా మహిళా బజార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం నుంచి ఐకెపికి అదనపు వరి కొనుగోలు కేంద్రాలను కేటాయించడంతో పాటు సిబ్బందికి శిక్షణను అందించనున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ట్రై కార్ రుణాలను రద్దు చేయడం దారుణం

## - గిరిజనులను రాష్ట ప్రభుత్వం మోసం చేస్తుంది:
## - గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్య వీరభద్రం
## - ఏప్రిల్ 7వ తేదీన చలో హైదరాబాద్



బోనకల్ , మార్చ్ 27 నిజం చెపుతాం2022 - 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గిరిజనులకు ట్రైకార్ ద్వారా మంజూరు చేసిన రుణాలను నేడు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రైకార్ రుణాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ మండల పరిషత్తు కార్యాలయం ముందు ట్రైకార్ రుణాల లబ్ధిదారులు, గిరిజనులు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో రురావత్ రమాదేవికి వారు అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలోని 14 మంది గిరిజనులకు ట్రై కార్ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ రోజు నుంచి లబ్ధిదారులు రుణం కోసం మండల పరిషత్తు కార్యాలయం చుట్టూ, జిల్లాలోనే ట్రైకార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారన్నారు. ఇటీవల తాము కలిసిన సందర్భంలో ట్రైకార్ అధికారులు రాష్ట్రస్థాయిలో ఎంపికైన 14 మందికి సంబంధించి రుణాల చెక్కులను తయారు చేస్తున్నట్లు తెలిపారన్నారు. కాని ఒక్క సారిగా రాజీవ్ యువ వికాసం ప్రకటిస్తూ ట్రైకారి ద్వారా మంజూరైన రుణాలను కూడా రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ఎప్పుడో మూడు రెండు సంవత్సరాల క్రితం మంజూరైన రుణాలను ఇవ్వకుండా జాప్యం చేస్తూ ఈ పథకం పేరుతో రద్దు చేయటాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. గిరిజనులు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని మెలకపెట్టడం దారుణం అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మందికి ట్రైకార్ ద్వారా రుణాల కోసం ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులను సమీకరించి ఏప్రిల్ 7వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో రద్దు చేయటం గిరిజనులను మోసం చేయడమేనని విమర్శించారు. అమాయక గిరిజనులను పాలకులు మోసం చేస్తూనే ఉన్నారని, ఈ మోసాలు ఎంతో కాలం కొనసాగవని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మంజూరైన రుణాలకు సంబంధించి చెక్కులను అందజేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు పంతు, నాయకులు గుగులోతు వేణుగోపాల్, గుగులోత్ నరేష్, అజ్మీర వీరాంజి, బానోతు గోపి, ధరావత్తు నరేష్, బానోతు ఉపేందర్, భాస్కర్, బానోతు దినేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయండి

## - అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయపరమైన స్కిల్ మాట్రిక్స్ అమలుపరచండి
## - యాజమాన్యం రాజు లాంటిది తలుచుకుంటే కార్మికుల భవిష్యత్తును మెరుగుపరుస్తుంది
## - కంపెనీ అభివృద్ధిలో కాంట్రాక్టు కార్మికులు కీలక పాత్ర పోషిస్తుంటారు
## - కార్మికుల శ్రమను గుర్తిస్తే దానికి తగిన ప్రతిఫలాన్ని చూపిస్తారు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మార్చి 27 (నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల పరిధి సారపాక గ్రామం లోగల ఐటీసీ పరిశ్రమలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు తన్నీరు వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, ల ఆధ్వర్యంలో ఐటిసి హెచ్ ఆర్ మేనేజర్ చాంద్ పాషా కి మెమోరాండం అందజేయడం జరిగినది. ఇటీవల కాలంలో స్కిల్ మ్యాట్రిక్స్ అమలుపరిచారు. స్కిల్ మాట్రిక్ అమల్లో అనేక అవకతవకలు జరిగాయని చాలామంది అర్హులైన వారికి స్కిల్ మాట్రిక్స్ అందని ద్రాక్ష ల మారిందని సింగమనేని ప్రసాద్ వాపోయారు. యాజమాన్యం రాజు లాంటిది అలాంటి యాజమాన్యం తలుచుకుంటే అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయగలరని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో అమలైన స్కిల్ మాట్రిక్స్ లో అర్హులైన చాలామంది కార్మికుల పేర్లు లేకపోవడంతో వారి శ్రమకి తగిన ఫలితం అందట్లేదని కన్నీరు మున్నీరు అవుతున్నారు అని ఆయన వాపోయారు. ప్రొడక్షన్ వృద్ధి చేయడంలో కాంట్రాక్టు కార్మికులు అధిక శాతంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన యాజమాన్యానికి మరొకసారి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్కిల్ మాట్రిక్ అమలు చేస్తే వారు ఆనందంతో రెట్టింపు ఉత్సాహంగా పనిచేస్తూ కంపెనీ ప్రొడక్షన్ పెంచుతూ మరింత ఆదాయాన్ని చేకూర్చే విధంగా అడుగులు వేస్తారని ఆయన తెలియజేశారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఏఐటిసి ముందుంటుందని వారి మంచి కోసం ఏం చేయడానికి అయినా వెనుకాడ పోమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల కష్టం నుండి పుట్టినదని వారి శ్రమను యాజమాన్యం గుర్తించాలి లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు తన్నీరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోటమర్తి శ్రీనివాస్, స్వామి గౌడ్, ఎండి సాజిద్ కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, జాయింట్ సెక్రటరీలు అనిల్ శర్మ, ఉపేందర్, గౌతమ్, నాగరాజు, తోకల నరేష్ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు స్వచ్ఛందంగా వచ్చిన కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నిట్టా రాంబాబు సేవలు చరస్మరణీయం

## - మణుగూరు మండల విద్యాధికారిణి స్వర్ణజ్యోతి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 27 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ మణుగూరు మండలంబీ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన ఉ పాధ్యాయులు నిట్ట రాంబాబు విద్యా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మణుగూరు మండల విద్యాధికారిణి స్వర్ణజ్యోత అన్నారు. గురువారం నాడు నిట్ట రాంబాబు జ్ఞాపకార్థం బండారి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో రాంబాబు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సహపంక్తి భోజనాలు మరియు వాటర్ బాటిల్స్ వితరణగా ఇచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ స్వర్ణ జ్యోతి పాల్గొని మాట్లాడారు. నిట్ట రాంబాబు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులు ఆయన పని చేసిన పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు భోజన వితరణ మరియు వాటర్ బాటిల్స్ అందజేయటం అభినందనీయం అన్నారు. సామాజిక సేవా స్ఫూర్తిని సమాజం పట్ల బాధ్యతను విద్యార్థులలో పెంపొందించడానికి ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చక్కని కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిట్ట రాంబాబు సతీమణి సుజాత, టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్, అధ్యక్షులు బొల్లు ఐలయ్య,యాక్షన్ ఫర్ ఇంటిగ్రేట్ డెవలప్మెంట్ ప్రతినిధి సామాజిక కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత నాగుల జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుని సావిత్రి , ఉపాధ్యాయులు రామారావు ,సరస్వతి మరియు కుటుంబ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండల విద్యాశాఖ అధికారి జిల్లా పరిషత్ హై స్కూల్ ను విజిట్ జరిగింది



మార్చి 27 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు విద్యాశాఖ అధికారి జుమ్కిలాల్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు స్కూలును పీఎం శ్రీ లో భాగంగా విజిట్ చేయడం జరిగింది పీఎం శ్రీ స్కూల్ కి అర్హత పొందడానికి అవసరమైన అన్ని వసతులు ఉన్నవా లేవా అని పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య మరియు సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు కాంప్లెక్స్ సిఆర్పి పద్మ మరియు మిడ్ డే మీల్ వర్కర్లు పాల్గొన్నారు.

## మినీ ఇండోర్ స్టేడియం లో కరాటే పోటీలు



కల్లూరు,మార్చి 27(నిజం న్యూస్ )ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ సెక్షన్ లో భాగంగా మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇండోర్ స్టేడియం కల్లూరు నందు ఏర్పాటు చేసిన కరాటే పోటీలను ముఖ్యఅతిథిగా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ తులసి పాల్గొని పోటీలను ప్రారంభించారు. నైపుణ్యము ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి వారికి జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి తులసి యం. ఈ.వో పత్తిపాటి నివేదిత చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహణ కార్యదర్శి బోడా భీమా, ఫిజికల్ డైరెక్టర్ పసుపులేటి వీర రాఘవయ్య ,ఫిజికల్ఎడ్యుకేషన్ టీచర్, పి.ఈ.టి లు కే .రాధాకృష్ణ, జీ రమాదేవి,తులసి,త్రివేణి, పద్మ,అప్పారావు, కరాటే మాస్టర్ రేపల్లె బాలకృష్ణ,పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- అర్హులకే పథకాలు ముమ్మరంగా కొనసాగుతున్న దరఖాస్తులు**
**ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 25 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతి యువకులు స్వయం ఉపాధి కల్పించాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామాలలో ఉన్న యువతి యువకులు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అవకాశం కలుగుతుందని రాజీవ్ యువ వికాస్ కి దరఖాస్తు చేసుకోవాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట ఇచ్చింది అంటే నిలబెట్టుకుంటాదనీ వారు అన్నారు

## ఘనంగా పెన్షనర్ల జన్మదిన వేడుకలు




**- పెన్షనర్ల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల మార్చి 27(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల పెన్షనర్స్ భవనమునందు ఈరోజు నిర్వహించినటువంటి సామూహిక జన్మదిన వేడుకలు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి అధ్యక్షతన ఏడుగురి పెన్షనర్లకు జన్మదిన వేడుకలు వేడుకలు భాగంగా శాలువాలు మరియు పూలమాలలతో ఘనంగా ఈ క్రింద పేర్కొనబడిన వారికి ఒకటి చావా వీరభద్రరావు రెండు బొడ్డుపల్లి సుందరయ్య 3 చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి 4 తడకమల శశికళ కామా జయసుందర్ రావు వెంపటి శ్రీనివాసరావు ఏడు రూపావత్ మంగ్య గారెలకు సన్మానము చేయుట జరిగినది ఈ కార్యక్రమంలో స్థలదాత కొనతం కృష్ణారెడ్డి దంపతులు కోశాధికారి బుద్ధారెడ్డి కార్యదర్శి పి సత్యనారాయణ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య జిలకర రామస్వామి కొప్పుల రంగారెడ్డి ఎస్ బోస్ రమణారావు తెరిసా మేడం మొదలైనటువంటి ముఖ్య లందరూ పాల్గొన్నారు.

# రెండు నియోజకవర్గంల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం

**- మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి**



కోదాడ, హుజూర్నగర్ రూరల్ న్యూస్, మార్చి 27 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా, కోదాడ మరియు హుజూర్నగర్ నియోజకవర్గంల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల సమావేశమునకు ముఖ్య అతిథులుగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిత్యం రెండు నియోజకవర్గ ప్రజల కొరకు శ్రమిస్తూ, మీరే మా కుటుంబ సభ్యులని, ఈ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపించుటకు ఇంతకు ముందు వేల కోట్ల రూపాయల నిధులను సమకూర్చి మరల కొన్ని వేల కోట్ల రూపాయల నిధులు కొరకు ప్రయత్నం చేస్తూ, ఈ రెండు నియోజకవర్గాలను తన రెండు కళ్ళగా భావిస్తూ ఒక సైనికుడు వలె కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్న మన ప్రియతమ నాయకులు గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖల మంత్రివర్యులు శ్రీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గమే కాదు, రాష్ట్రమే కాదు, ప్రపంచమే కాదు, భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని ఒక మహత్తరమైన పథకాన్ని మన రాష్ట్రంలో మొట్టమొదటిగా మన రెండు నియోజకవర్గాలలో ప్రారంభిస్తున్న సందర్భంగా మన వైపు ప్రపంచమే చూస్తూ ఆశ్చర్యపోయే ఒక మహత్తరమైన కార్యక్రమాన్ని మార్చి 30వ తారీకున తెలుగు సంవత్సరాది ఉగాది పండగ పర్వదిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఎప్పుడా,ఎప్పుడని అని ఎదురు చూస్తున్న రేషన్ కోట నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మార్చి 30 వ తారీకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్నగర్ లో రామస్వామిగుట్ట పరిధిలో మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ గారితో బహిరంగ సభ నిర్వహించిన స్థలమునకు నూతనంగా రాజీవ్ ప్రాంగణముగా నామకరణం చేస్తూ, చేయబడిన రాజీవ్ ప్రాంగణంలో భారీ బహిరంగ సమావేశంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టు తామని రెండు నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వారి, వారి కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో కలిసి సుమారు 50 వేల మంది తో కలిసి ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మరియు భారీ ఎత్తున జరుగుతున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ మరియు హుజూర్నగర్ నియోజకవర్గాలకు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్లు, డైరెక్టర్లు,పిఎసిఎస్. చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్స్, పిసిసి డెలికేట్ సభ్యులు, మాజీ జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్స్, గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజకీయ ప్రముఖులు, పెద్దలు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించిపలు సూచనలు చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ మార్చి 27 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్ర నీటి పారుదలపౌర సరఫరాల శాఖ మంత్రి**





నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరికి 6 కేజీ ల సన్నబియ్యం పంపిణి చేసేందుకు ఉగాది (మార్చి 30) రోజు హుజూర్ నగర్ పట్టణంకు విచ్చేస్తున్న సందర్భంగా గురువారం సభ ఏర్పాట్లను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు, చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకి ఆప్రోచ్ రోడ్లు రేపటిలోగా పూర్తి చేయాలని తెలిపారు0తదుపరి మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధికారులకు పలుసూచనలు చేసారు. సన్నబియ్యం పంపిణి కోరకు లబ్ధిదారుల ఎంపిక చేసి సిద్ధంగా ఉండాలన్నారలేట్ స్క్రీన్ ప్రజలు తిలంకించె ప్రాంతాలలో పేట్టాలన్నారు,ప్రజలకు మజ్జిగ, చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు.పోలీసు బందోబస్త్,ట్రాఫిక్ నియంత్రణ చాల ముఖ్యమన్నారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజలకి కేజీకి 40 రూపాయల చొప్పున కొని దొడ్డు బియ్యం పంపిణి చేయటం వల్ల 8 వేల కోట్లు ఖర్చుపెట్టిన వాటిని ప్రజలు తినకుండా దుర్వినియోగం అయ్యాయని అందుకే ముఖ్యమంత్రి తో కలిసి మాట్లాడి సన్న బియ్యం పంపిణి చేస్తే తింటారని అలోచించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.సన్నబియ్యం పంపిణి వల్ల తెలంగాణ రాష్ట్రములో 84 శాతం మందికి లబ్ది చేకూరుతుందని ప్రతి ఒక్కరు సన్నబియ్యం తింటారని మంత్రి తెలిపారు ముఖ్యమంత్రి పర్యటనకు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారుఈ కార్యక్రమంలో ఎస్పి నరసింహ,అదనపు కలెక్టర్ పి రాంబాబుఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, వేణుమాధవరావు,డి ఎస్ ఓ రాజేశ్వరడి ఎం ప్రసాద్ తహసీల్దార్ నాగార్జున రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**- అసెంబ్లీ ఎన్నికల సమయంలో అంగన్వాడి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**
**- ఏఐటీయూసీ -సిపిఐ డిమాండ్**



గరిడేపల్లి మార్చి 27(నిజం చెపుతాం) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలతో వెట్టి చాకిరీ చేఇస్తూ, కనీస వేతనం కూడా ఇవ్వక పోవడం అన్యాయమని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి లు అన్నారు. గురువారం రోజు వారు గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం, గరిడేపల్లి సెక్టార్ల పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సిపిఐ, ఏఐటియుసి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లపై ఆయాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అజమాయిసి చేస్తూ, కనీస వేతనం ఇవ్వకపోవడం అన్యాయమని వారిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి పనికి తగిన వేతనం ఇవ్వాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అంగన్వాడీ టీచర్స్ తో గ్రామాలకు సంబంధించిన అన్ని సర్వేలను చేయించుకుంటూ కేంద్రం ఒక యాప్, రాష్ట్రం ఒక యాప్ తీసుకొచ్చి, ఆ యాప్ ల ద్వారా సమాచారాన్ని అంతటిని పొందుతూ వారికి మాత్రం పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని వారు వాపోయారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన యాప్ పోషన్ ట్రాకర్ పనిచేయక టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దానిని వెంటనే తొలగించి రాష్ట్రానికి సంబంధించిన ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ద్వారా సమాచారాన్ని తీసుకుంటే సరిపోతుందని ఆయన అన్నారు. ప్రభుత్వము లోని ఏ డిపార్ట్మెంట్ కి లేని విధంగా వీరికి రెండు యాప్ లు ఇవ్వటం సరైనది కాదని, ఇందులో చాలామంది 30, 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, ఆ రోజులలో ఏడవ తరగతి చదివిన వారిని కూడా టీచర్లకు తీసుకున్నారని వారు ఈ యాప్ లలో పనిచేయటం రాక, అర్థం కాక చాలా ఇబ్బంది పడుతున్నారని, కావున ఒక యాప్ ద్వారానే సమాచారాన్ని మొత్తం తీసుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో, గత ప్రభుత్వాలు అంగన్వాడీలకు వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని, మేము అధికారంలోకి వస్తే నెలకు 18000 వేతనం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారం లోకి వచ్చి సంవత్సరం దాటినా, నేటికీ అమలు చేయలేదని, వెంటనే ప్రభుత్వం తాను ఇచ్చిన మాట ప్రకారం గద్దెనెక్కిన నాటినుండి నేటి వరకు అంగన్వాడీలకు 18 వేల రూపాయల వేతనం ఇచ్చి తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, ప్రతాని సైదులు ఏఐటీయూసీ నాయకులు అంబటి వెంకటరెడ్డి, మాతంగి వెంకన్న, దైద ప్రసాద్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**- కోదాడ మాజీ చైర్మన్, కౌన్సిలర్లు డిమాండ్-**
**- మంత్రి ఉత్తమ్ తో పాటు పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని విన్నపం-**



కోదాడ, మార్చి 27 (నిజం చెపుతాం)ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున మొట్టమొదటి మహిళ ఎమ్మెల్యేగా ఉంటూ, కోదాడ నియోజకవర్గని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,ఎనలేని సేవలు చేస్తూ, అసెంబ్లీలో పేదల గొంతుగా గళం విప్పుతూ ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ముఖ్య ఉద్దేశంగా పెట్టుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కోరారు..కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గం నుండి మహిళ ఎమ్మెల్యేగా పద్మావతి రెడ్డి ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి విస్తరణలు జరుపుతున్న నేపథ్యంలో కోదాడ ఎమ్మెల్యే కు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని మాజీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కొల్ల ప్రసన్న కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, రాజు, షఫీ, కర్రీ సుబ్బారావు, షాబుద్దీన్, కైలాస్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.